ప్రజాశక్తి
బుధవారం 1 మే 2024 16 పేజీలు


తిరుపతి

చిత్తూరు

భూగర్భ వనరులను కొల్లగొడుతూ...

ప్రకృతిపై 'మెగా' పాతర

- సొంత క్రషర్లతో కాలుష్యం
- బ్లాస్టింగ్‌లతో ఇళ్లకు బీటలు
- ప్రాణాలు పోతున్నా వదలని పంతం
- బాధిత గ్రామాల ఆందోళన

మెగా క్వారీ వద్ద ధర్నా చేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి/తొట్టంబేడు

జాతీయ రహదారి పనుల విస్తరణ పేరిట ప్రముఖ మెగా సంస్థ ప్రకృతిపై పగబట్టింది. భూగర్భ వనరులను కొల్లగొట్టడమే లక్ష్యంగా అక్రమాలకు పాల్పడుతోంది. ఆ సంస్థ స్వార్థానికి చెరువులు, భూములు, రహదారులు ఛిద్రమవుతున్నా. ఏకంగా అమాయకుల ప్రాణాలు కోల్పోతున్నా మొండిగా ముందుకే వెళుతోంది. నాయుడుపేట- తిరుపతి మార్గంలో జాతీయ రహదారిని పూర్తి చేస్తే ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలను నివారించొచ్చన్న మానవతా దృక్పథంతో ప్రజలు తమ భూముల్లో, చెరువుల్లో మట్టిని, గ్రానైట్‌ను తవ్వుకునేందుకు అవకాశమిచ్చినందుకు వారి ప్రాణాలకే ఎసరు పెడుతోంది. అంతేనా అక్కడితో ఆగకుండా పరిమితికి మించి తవ్వకాలు, బ్లాస్టింగ్లు, క్రషింగ్ చేస్తూ పర్యావరణానికి పెనుముప్పు తెచ్చిపెడుతోంది. ఇదేంటని ప్రశ్నించే వారిపై అధికారబలంతో ఉక్కుపాదం మోపుతోంది. మెగా సంస్థ చేసే అక్రమాలకు హద్దూ అదుపూ లేకుండా పోతోంది. మెగా యాజమాన్యానికి స్థానిక అధికార పార్టీ నేతల అండతో పాటు పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం ఆశీస్సులు మెండుగా 2 లో

శ్రీశ్రీ 'మహాప్రస్థానం' దిక్సూచి

వేమన విజ్ఞాన కేంద్రంలో శ్రీశ్రీకి నివాళి అర్పిస్తున్న మేధావులు 2 లో

ఎన్నికల విధి నిర్వహణ గొప్ప అవకాశం : కలెక్టర్ 14 లో

May Day
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
కుటుంబంకోసం, సమాజంకోసం,
దేశ ప్రగతికోసం,
అహర్నిశలు కష్టపడుతున్న,
కార్మిక సోదర,సోదరీమణులకు,
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
SLR PHARMA PVT. Ltd.
Factory : A-69, Assited Pvt. Industrial.
Estate, Settipalli (P), Tirupati - 517 506 (A.P.)

మే డే శుభాకాంక్షలు
సూర్యకాంతి ప్రగతికి అవసరం
కార్మికునికి భద్రత అవసరం
'శ్రయయేవ జయతే 'అని నిరంతరం శ్రమిస్తూ
అంతులేని సంపదసృష్టికి కారకులవుతూ...
నేడు కార్మిక దినోత్సవాన్ని
జరుపుకొంటున్న
అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
మేడే శుభాకాంక్షలు

కె. సందానీ
రాష్ట్ర యువత ప్రధానకార్యదర్శి
ముస్లీం హక్కుల పోరాట సమితి

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

సూర్యకాంతి ప్రగతికి అవసరం-కార్మికునికి భద్రత అవసరం.'శ్రమయేవ జయతే' అని నిరంతరం శ్రమిస్తూ అంతులేని సంపదసృష్టికి కారకులవుతూ... నేడు కార్మిక దినోత్సవాన్ని జరుపుకొంటున్న కార్మిక సోదరసోదరీమణులందరికీ ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
తిరుపతి స్క్రాప్ మర్చంట్ అసోసియేషన్ (ఆర్)
Reg.No. 137 / 2021
Beside Cotton Mill Church, Renigunta Road, TIRUPATI - 517501.
Office No. 8522942869
President M. KARTHIK 8501013333
Vice- President S. NAWAZ AHAMED 9553953766
Secretary T. ANANDA REDDY 9701661698
Joint.Secretary C.MANSOOR ZAID 9390499493
Treasurer M. JAINULLADEN 9440213209
Advisors : VANKADARI ANANDA KUMAR, 9440046265 DESAI KOMMINENI - 9849523585

భూగర్భ వనరులను కొల్లగొడుతూ...

ప్రకృతిపై 'మెగా' పాతర

మెగా క్వారీ వద్ద లారీల్లో తరలిస్తున్న గ్రానైట్

ఉండటంతో వారు ఆడిందే ఆటగా, పాడిందే పాటగా మారుతోందన్న విమర్శలు ఉన్నాయి.

సొంత క్రషర్లు, క్వారీలు, తారు ప్లాంట్లతో కాలుష్యం

నాయుడుపేట- మదనపల్లి జాతీయ రహదారిని 170 కిలోమీటర్ల మేర విస్తరించే సమయంలో మెగా సంస్థకు రాయి, మట్టి, కంకర, గ్రానైట్, తారు తదితరాల అవసరం ఎంతైనా ఉంటుంది. రహదారి అంచనా వ్యయం సుమారు రూ.5 వేల కోట్లులోనే వీటన్నింటినీ సమకూర్చు కోవాల్సి ఉంటుంది. అయితే మెగా సంస్థ తన స్వార్థం కోసం రైతుల వద్ద బలవంతంగా భూములు లాక్కుని తానే స్వయంగా తారు, క్రషర్, క్వారీలను ఏర్పాటు చేసుకుంది. అవి కూడా జాతీయ రహదారికి సమీపంలోని గ్రామాల వద్ద ఏర్పాటు చేసుకోవడంతో ప్రజలు, పర్యా వరణానికి ముప్పు ఏర్పడుతోంది. తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం లింగమనాయుడు పల్లి వద్ద ఆ గ్రామానికి అనుకునే సొంత తారు , క్వారీ, క్రషర్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుంది. నిత్యం తవ్వకాలు, బ్లాస్టింగ్లు చేస్తుండటంతో లింగమనాయుడుపల్లితో పాటు సమీప గ్రామాల ప్రజలు కాలుష్యం బారినపడుతున్నారు. బ్లాస్టింగ్ల కోసం కంప్రెషర్లతో కాకుండా పవర్ బోర్లతో రంధ్రాలు వేస్తుండటంతో ఇళ్లల్లో వైబ్రేషన్లు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. లింగమనాయుడుపల్లి, కురవకనేరి, గుమ్మడిగుంట, క్రైస్తవమిట్ట, దొమ్మరపాళెం, తాటిపర్తి, మల్లిగుంట, రౌతు సూరమాల గ్రామాల్లోని పలు దాబా ఇళ్లు బ్లాస్టింగ్ల వల్ల బీటలు వారాయి. అంతేకాకుండా గాలి కాలుష్యం, నీటి కాలుష్యం మూలాన ప్రజలు దీర్ఘకాలిక శ్వాస కోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. లింగమనాయుడుపల్లిలో కలుషిత నీరు తాగుతూ చాలా మంది కిడ్నీ రోగాల బారినపడ్డారు. గడిచిన ఆర్నెళ్ల కాలంలో లింగమనాయుడుపల్లిలో రత్నయ్య, సురేంద్ర, వెంటకసుబ్బయ్య, లోకనాథంనాయ డు కిడ్నీ ఫెయిల్యూర్తో మతి చెందారు. ముకుంద అనే బాలుడు ప్రాణాలు నిలుపుకునేందుకు ఆసుపత్రిలో పోరాడుతున్న పరిస్థితి.

బాధితుల నిరసన

మెగా అక్రమ చర్యలను చూసీ చూసీ విసిగి వేసారి పోయిన లింగమనాయుడుపల్లి, కురవకనేరి గ్రామస్తులు మంగళవారం మెగా ప్లాంట్ల వద్ద నిరసనకు దిగారు. వెంటనే పనులు ఆపాలనీ, ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆక్షేపించారు. మీ స్వార్థం కారణంగా 30 యేళ్లకే కి డ్నీలు, ఊపిరితిత్తులు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పవర్ బోర్లతో డ్రిల్లింగ్, బాంబ్ బ్లాస్టింగ్ కారణంగా నిత్యం భూ కంపం వచ్చినట్లు భయంతో గడుపుతున్నామని గ్రామస్తులు వాపోయారు. బ్లాస్టింగ్ కారణంగా ఇళ్లన్నీ బీటలు వారాయనీ, రేపో మాపో కూలిపోయేలా ఉన్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పనులు ఆపేయాలంటూ డిమాండ్ చేశారు. అయితే మెగా యాజమాన్యం నుంచి ఫోన్ కబురందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి నిరసన తెలుపుతున్న గ్రామస్తులను అడ్డుకున్నారు. నిరసన విరమించకుంటే కేసులు పెడతామని బెదిరించడంతో గ్రామస్తులు చేసేది లేక ఇళ్లకు తిరిగి వెళ్లిపోవాల్సి రావడం బాధాకారం.

శ్రీశ్రీ 'మహాప్రస్థానం' దిక్సూచి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ప్రముఖ కవి, రచయిత శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ) అందించిన అభ్యుదయ కవితా సంపుటి మహాప్రస్థానం ఆధునిక తెలుగు సాహిత్యానికి దిక్సూచి అని వక్తలు ఉద్ఘాటించారు. శ్రీశ్రీ జయంతి సందర్భంగా మంగళవారం వేమన విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో టిటిడి విశ్రాంత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీశ్రీ రచించిన సంచలన కవితా సంకలనం మహాప్రస్థానం అన్నారు. ఆధునిక తెలుగు సాహిత్యాన్ని మహాప్రస్థానానికి ముందు, మహాప్రస్థానానికి తరువాత అని విభజించవచ్చనడంలో అతిశయోక్తి లేదన్నారు. అభ్యుదయ కవితా సంపుటిలో మొత్తం 40 కవితలు ఉన్నాయని, కార్మిక, కర్షక, శ్రామిక వర్గాలను ఉత్తేజపరుస్తూ, నూతనోత్సాహం కలిగిస్తూ, ఉగ్రరూతలూగిస్తూ గీతాలు రాశారన్నారు. వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున, నడ్డినారాయణ, మునిలక్ష్మి, రఫి, నాగరాజ, శ్రీనివాసులు, జ్ఞానప్రసూన పాల్గొన్నారు.

SRI GANAPATHY TIMBERS
All India of Timbers, # 69, RENIGUNTA ROAD, TIRUPATI - 517 501
D.V. Subba Reddy Cell : 9440247037
D.S. Bhaskar Reddy Cell : 7799151180
కార్మికులకు, కర్షకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

"మే" డే శుభాకాంక్షలు
సూర్యకాంతి ప్రగతికి అవసరం-కార్మికునికి భద్రత అవసరం.
'శ్రమయేవ జయతే' అని నిరంతరం శ్రమిస్తూ
అంతులేని సంపద సృష్టికి కారకులవుతూ...
నేడు ఇటుక బట్టీ కార్మికులందరికీ
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

వి.రాజారెడ్డి
వి.ఇ.ఆర్.బ్రిక్స్
కొత్తకండ్రిగ గ్రామం, తొట్టంబేడు మండలం, శ్రీకాళహస్తి, సెల్:9550125160

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
" స్యూర్యకాంతి ప్రగతికి అవసరం- కార్మికునికి భద్రత అవసరం"
" శ్రమయేవ జయతే, నిరంతరం శ్రమిస్తూ అంతులేని సంపద సృష్టికి కారకులవుతూ..... నేడు కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్న కార్మిక సోదర, సోదరీమణులందరికీ
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
ELGITREAD Code : 0877 Fac : 2275546 2271630
ESSVE TREADS
10-D, Industrial Estate, Settipali (P.O)
TIRUPATI - 517 506

AMICO INDUSTRIES
D.No. 9-120/1, Opp: Vaartha Paper Office, Renigunta Road, TIRUPATI.
CELL: 94400 75936, 99660 62527
Manufactures of :
AG Mark Chill Powder,
Coriander Powder,
Turmeric Powder, Pure Spices
మా కస్టమర్లకు, అధికారులకు, కార్మికులకు, కర్షకులకు, సిబ్బందికి అంతర్జాతీయ మే డే శుభాకాంక్షలు
S. PEERU SAHEB
Proprietor
1st MAY INTERNATIONAL LABOUR DAY

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
గూడూరు పట్టణ ప్రజలకు, కార్మిక సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు మేడే శుభాకాంక్షలు కష్టేఫలి అనే నినాదంపైన కార్మిక సోదరులకు మరియు సోదరీమణులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
ఎ.ఇంద్రావతి
అధ్యక్షురాలు
బి.యస్.ప్రభావతి
కార్యదర్శి
ఎ.పి.అంగన్‌వాడి వర్కర్స్ & హెల్పర్ యూనియన్, గూడూరు

"మే" డే శుభాకాంక్షలు
కార్మిక సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు మేడే శుభాకాంక్షలు
కష్టేఫలి అనే నినాదంపైన
కార్మిక సోదరులకు మరియు
సోదరీమణులకు అంతర్జాతీయ
కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

డి.చిన్నరాయుడు
డి.సి.ఆర్. బ్రిక్స్
కనపర్తి రోడ్, శ్రీకాళహస్తి, సెల్: 9908548034

OMKAR TITLES
ALL TYPES OF FLOOR & WALL TITLES MARBLES
22-11-46/2, Near Cotton Mill Circle, Renigunta Road, Tirupati- 517 501
P. KISHORE REDDY Cell : 90004 12822
K. KISHORE KUMAR Cell : 98856 12397
కార్మికులకు, కర్షకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

తిరుపతి మినీ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోషియేషన్
రి.నెం.24/2006, తిరుపతి - రేణిగుంట
ప్లాట్ నెం.124, ఆటోనగర్, రేణిగుంట రోడ్డు, తిరుపతి.
సామ్రాజ్యవాద నిరంకుశ ధోరణి నుండి విముక్తి కలిగించిన రోజు "మే" డే
కష్టేఫలి అనే నినాదం పైన కార్మిక సోదరులకు మరియు సోదరీమణులకు
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
Cell : 9502141731
9441332139
8247667161

కల్వర్టును ఢీ కొన్న కారు

ఒకరి మృతి, నలుగురుకి గాయాలు

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): కారు కల్వర్టును ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, నలుగురుకి గాయపడిన సంఘటన సోమవారం అర్ధరాత్రి మండలంలో చోటు చేసుకుంది. కర్నాటకలోని బంగారు పేటకు చెందిన మురళీ ధర్, అమర్, ఉమా, అనుషా, సుశీలమ్మ ఆదివారం కారులో తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. స్వామి దర్శనం చేసుకుని తిరిగి సొంత ఊరి బంగారుపేటకు సోమవారం అర్ధరాత్రి బయలుదేరారు. సోమవారం అర్ధరాత్రి సుమారు 1 గంట సమయంలో బంగారుపేటకు కారులో వెళుతుండగా మార్గ మధ్యంలో ముంగిలిపట్టు వద్ద ఉన్న కల్వర్టును కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో సుశీలమ్మ(55) అక్కడికక్కడే మృతి చెందింది. కారులో ప్రయాణిస్తున్న మురళీధర్, అమర్, ఉమా, అనుషాకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న చంద్రగిరి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులకు మెరుగైన చికిత్స కోసం 108 సాయంతో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. సుశీలమ్మ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి,ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చంద్రగిరి సిఐ రామయ్య తెలిపారు.

కల్వర్టును ఢీకొన్న కారు

ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్: ఈతకు వెళ్లిన విద్యార్థి మృతి చెందిన సంఘటన నగరి మున్సిపల్ పరిధిలోని కనంమిట్ట వద్ద మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. కాకవేడు గ్రామానికి చెందిన వాసు కుమారుడు టి.మూర్తి (19) సోమవారం సాయంత్రం మిత్రులతో కలిసి కనంమిట్ట క్రషర్ల సమీపంలోని బావిలో ఈతకు వెళ్లాడు. బావిలోకి దూకిన సమయంలో బయటకు రాకపోవడంతో వెతికి చూసిన స్నేహితులు అగ్నిమాపక అధికారి సుబ్బరాజుకు సమాచారం అందించారు. ఆయన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని వెతుకడం ప్రారంభించారు. చీకటి పడ్డా జాడలేక పోవడంతో మంగళవారం ఉదయం మళ్లీ బావిలో గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు నీటిలో మునిగిన మృతదేహాన్ని బయటకు తీశారు. కాగా మూర్తి స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. తల్లిదండ్రులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉండగా ఉన్న ఒక్క కుమారుడు మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

బావిలో మృతదేహాన్ని వెతుకుతున్న దృశ్యం

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No 536 of 2011 (Public Interest Foundation & others Vs. Union of India & Anr.)

Name and address of Candidate - **G C Jagan Mohan, S/o Gurajala Chennakeshavulu Naidu D.No.2-1264/2, Nalanda Nagar, B V Reddy Colony, Kongareddy palle, Chittoor -517001.**

Name of Political Party : **TELUGU DESAM PARTY**

Name of the Election: **Andhra Pradesh Legislative Assembly Elections (APLA)-2024**

Name of the Constituency: **172- Chittoor.**

I, G C Jagan Mohan, S/o Gurajala Chennakeshavulu Naidu, (Name of the Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedants:

(A) Pending Criminal Cases:

Sl. No	Name of the Court	Case No & Dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1	Not Applicable	0002/2023 Date 05.01.2023	The Case is not Charge Sheeted yet and it is still at investigation stage	Sec 506 - Criminal Intimidation Sec 504 – Insult Intended Sec 120B – Criminal Conspiracy Sec 149 -Member of unlawful assembly Sec 447 – Criminal Tresspass

(B) Pending Criminal Cases:

Sl. No.	Name of the Court & date(s) of Order(s)	Description of Office(s) & Punishment imposed	Maximum Punishment imposed
1.	NIL	NIL	NIL

(Sd/- G.C.JAGAN MOHAN)

172 - CHITTOOR ASSEMBLY CONSTITUENCY

మే డే శుభాకాంక్షలు
AAYAN CERAMICS
WHOLESALE & RETAIL TILES DEPOT, Cell : 8008382991
కార్మికులకు, కర్షకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
RAMCO VERIFID TILES KAJARIA ANUJ ALIVE
14-59, Krishna Reddy colony, Auto Nagar, Renigunta Road, Tirupati

1 MAY
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
"స్వూర్యకాంతి ప్రగతికి అవసరం- కార్మికునికి భద్రత అవసరం"
గూడూరు పట్టణ ప్రజలకు, కార్మిక కర్షకులకు, శ్రేయోభిలాషులకు
మే డే శుభాకాంక్షలు
ముఠా వర్కర్స్ యూనియన్ (C.I.T.U)
వివేకానంద రోడ్ , గూడూరు, తిరుపతి జిల్లా



మే డే శుభాకాంక్షలు
నిరంతరం శ్రమిస్తూ... దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న
కార్మిక, కర్షక, రైతు సోదరులకు మరియు ఉపాధ్యాయులకు
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
SRI BALAJI TIMBER TRADERS
11-21, Renigunta Road, TIRUPATI, Chittoor Dist., A.P.
Prop: K. RAMU, Cell: 94402 70772

మే డే శుభాకాంక్షలు
గూడూరు పట్టణ కార్మికులకు
కర్షకులకు మే డే శుభాకాంక్షలు
వ్యవస్థాపకులు - పుట్టా శంకరయ్య (భవన నిర్మాణం)
గౌరవ అధ్యక్షులు - జోగి శివకుమార్ (భవన నిర్మాణం)
అధ్యక్షులు - గండికోట మధు (భవన నిర్మాణం)
సహాయ అధ్యక్షులు - పర్వతాల శివయ్య (భవన నిర్మాణం)
బండి క్రిష్ణయ్య (భవన నిర్మాణం)
యస్.డి.రఫి (భవన నిర్మాణం)
శేఖర్ ఆచారి (భవన నిర్మాణం)
భవన నిర్మాణ కార్మిక సంఘం,
వివేకానంద రోడ్, గూడూరు, తిరుపతి జిల్లా

మే డే శుభాకాంక్షలు
నిరంతర సమాజాభివృద్ధికి
తమ శ్రమశక్తిని
అందిస్తూ పురోగమిస్తున్న కార్మిక
సోదరులకు,
ప్రపంచ కార్మిక దినోత్సవము
సందర్భముగా
మేడే శుభాకాంక్షలు
P. RAJENDRA, Proprietor
MURUGAN FABRICATIONS
STUDS & CHAPLETS
Industrial Estate,
Renigunta Road, TIRUPATI
CELL: 90004 88487

"మే" డే శుభాకాంక్షలు

ప్రపంచ కార్మికులారా ఏకమవుదాం!
కార్మిక చట్టాలను సాధించుదాం!!
కార్మికులకు, కర్షకులకు,
ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు
మే డే శుభాకాంక్షలు

హెచ్. అరుణ్ శివ ప్రసాద్
జిల్లా ఉపాధ్యక్షులు, జన విజ్ఞాన వేదిక, ఆంధ్రప్రదేశ్ మాథ్స్ ఫోరం, చిత్తూరు.

మేడే శుభాకాంక్షలు

సూర్యకాంతి ప్రగతికి అవసరం కార్మికునికి భద్రత అవసరం
శ్రమయేవ జయతే అని నిరంతరం శ్రమిస్తూ అంతులేని సంపద సృష్టికి కారకులమవుతున్న
కార్మిక సోదరసోదరీమణులందరికి ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

RMM FOOD PRODUCTS
RMM FOOD PRODUCTS MANAGEMENT
REDDYGUNTA, CHITTOOR DIST

మేడే శుభాకాంక్షలు

సూర్యకాంతి ప్రగతికి అవసరం కార్మికునికి భద్రత అవసరం
శ్రమయేవ జయతే అని నిరంతరం
శ్రమిస్తూ అంతులేని సంపద సృష్టికి కారకులమవుతున్న
కార్మిక సోదరసోదరీమణులందరికి
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

కార్మికశాఖ

సహాయ కార్మిక
కమీషనర్‌వారి కార్యాలయం,
చిత్తూరు

సహాయ కార్మిక
అధికారి 1వ మరియు 2వ వలయము
చిత్తూరు

ప్రపంచ కార్మికుల దినోత్సవ
శుభాకాంక్షలు

ఓ కార్మికుడా ....!! నీవు లేకపోతే
మాకు ఇవన్నీ సాధ్యమయ్యేవి కావు
సమాజాభివృద్ధికి, సకల సంపద సృష్టికి
మీరే మూలం
గ్రామ పంచాయతీ వర్కర్లకు
మేడే శుభాకాంక్షలు

ఎస్. కస్తూరి, M.A., M.L.,
సర్పంచ్, పాకాల గ్రామ పంచాయతీ
పాకాల మండలం.

ప్రపంచ కార్మిక దినోత్సవ
శుభాకాంక్షలు

నిరంతర సమాజాభివృద్ధికి తమ శ్రమశక్తిని అందిస్తూ పురోగమిస్తున్న
కార్మిక సోదర సోదరీమణులకు ప్రపంచ కార్మిక దినోత్సవము శుభాకాంక్షలు

శ్రీ సాయి లక్ష్మీ డై క్యాస్టింగ్స్ లిమిటెడ్
రిజిస్టర్ ఆఫీస్ & వర్క్స్ : ఎఫ్-3, ఇండస్ట్రియల్ ఎస్టేట్, శెట్టిపల్లి పోస్ట్, రేణిగుంట రోడ్,
తిరుపతి - 517 506, ఆం. ప్ర., సెల్: 9866667281

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ
శుభాకాంక్షలు

కార్మికులకు, కర్షకులకు, కాంట్రాక్టర్లకు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ
శుభాకాంక్షలు

హరి రాయల్
కాంట్రాక్టర్, తిరుపతి

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
బుధవారం 1 మే
2024

మేడే స్ఫూర్తితో..

హక్కుల హననంపై పోరు

- ఎన్నికల యుద్ధంలో బిజెపిని కూలదోయాల్సిందే
- ఇండియా ఫోరంను గెలిపించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి

ప్రజాశక్తి- తిరుపతి

శతాబ్దాల చరిత్ర కలిగిన మేడే స్ఫూర్తితో ...హక్కుల హననంపై పోరాటం చేయాలని, ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటున్న ఈ ఎన్నికల యుద్ధంలో తప్పకుండా బిజెపిని కూలదోసి, ఇండియా ఫోరంను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సిఐటియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి పిలుపునిచ్చారు. రాబోవు ఎన్నికలు బిజెపి అనుకూల, వ్యతిరేక వర్గాల యుద్ధమేనని ఉద్ఘాటించారు. బిజెపికి వ్యతిరేకంగా ఉండటమంటే దేశభక్తియుతులుగా ఉండటమేనని పేర్కొన్నారు. మేడే సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ' ప్రజాశక్తి'తో మాట్లాడుతూ..." మోడీ అధికారం చేపట్టిన ఈ 10 ఏళ్లకాలంలో చరిత్రలో ఎన్నడూ లేనంత దౌర్భాగ్యకరమైన పరస్థితులను సృష్టించారు. అత్యంత హేయమైన పద్ధతులకు పాల్పడుతూ దేశాన్ని విచ్ఛినం చేస్తున్నారు. తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించి శతాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్నారు. శ్రామిక, కార్మిక, కర్షక, రైతాంగ, మహిళలు, గిరిజనులు, మైనార్టీల హక్కుల హననం యథేచ్ఛగా జరుగుతోంది. భారతదేశానికి ఉన్న వైవిద్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకుంటే ..దాన్నీ పనికిరాదంటూ హేళన చేస్తున్నారు. రాజ్యాంగాన్ని పూర్తిగా ప్రమాదంలోకి నెట్టిన ఘనత మోడీకే దక్కింది.

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన దేశానికి ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీనే స్వయంగా ..ముస్లింల సంతానం పెరగడమంటే దేశానికే అరిష్టమంటూ వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యాఖ్యల్ని చూస్తేనే దేశంలో మైనార్టీలకు ఉన్న భద్రత ఏపాటితో ఇట్టే అర్థమవుతోంది. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణలను రేకెత్తించి, ఉద్రిక్తతలను నెలకొల్పుతోంది. మణిపూర్‌లో మహిళలపై జరిగిన దాడినైతేనేమీ, తాజాగా కర్ణాటకలో ప్రజ్వల రేవన్న అనే ఎంపి మహిళలపై సాగించిన అఘాయిత్యం కావచ్చు, కార్మిక, ప్రజా సమస్యలపై చేస్తున్న చర్చ కంటే సంపద ఎలా పెంచుకోవచ్చునే దానిపైనే చట్టసభల్లో ఎక్కువగా చర్చ నడుస్తోంది. అప్రాధాన్యత విషయాలకే పెద్దపీట వేస్తూ, బూతులు తిట్టుకునేందుకు సరిపోతోంది. హక్కుల గురించి మాట్లాడితే చాలు.. ప్రొఫెసర్ సాయిబాబా, వరవరరావు లాంటి వారినీ జైలుపాలు చేశారు. గౌరీలంకేష్ లాంటి వారిపైనా హత్యాకాండను కొనసాగిస్తూనే ఉన్నారు. ఇంతటి దౌర్జన్యకాండ ఎమర్జెన్సీ పరిస్థితుల్లోనూ జరగలేదు. ఆఖరికి తిరుపతి వెంకటేశ్వరస్వామి కేంద్రంగానూ ఉద్రిక్తతలను పెంచేందుకు బిజెపి ప్రయత్నం చేస్తూనే ఉంది. కనీసం ఒక ఎంపిటిసి కూడా లేని మన ఆంధ్రరాష్ట్రంలో అటు అధికార వైసిపి, ఇటు టిడిపి, జనసేన కూటములు సైతం బిజెపి ప్రాపకం కోసం వెంపర్లాడుతున్నాయి. రాష్ట్రానికి తీవ్రమైన నష్టం చేకూర్చి, తీరని ద్రోహం చేసిన బిజెపికి ఏకోన్ముఖంగా మద్దతు తెలుపుతున్నాయి. రాష్ట్రంలో తమ హక్కుల కోసం ఉద్యమించిన అంగన్‌వాడీలు, ఆశావర్కర్లుల, మధ్యాహ్నభోజన కార్మికులు, ఉద్యోగ, కార్మికులు, ఉపాధ్యాయులపై వైసిపి ప్రభుత్వం తీవ్ర నిర్బంధాలను ప్రయోగిస్తోంది. కేసులను పెట్టి జైళ్లకు పంపుతోంది. ఎక్కడికక్కడ బస్సులనూ ఆపి కార్మికులను అరెస్టులు చేస్తోంది. నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఆఖరికి ధర్మాన్ని అమలు చేయమని కోరిన టిటిడి పారిశుద్ధ్య కార్మికులపైనా వెంకటేశ్వరస్వామి సమక్షంలోనూ అధర్మంగా 15 కేసులు పెట్టింది. కరోనా కాలంలోనూ పోరాడిన పవర్‌లూమ్ కార్మికులపైనా నగరిలో సాక్షాత్తూ మంత్రి రోజానే కేసులు పెట్టించి, ఉద్యమాన్ని అణగదొక్కాలని తీవ్రంగా ప్రయత్నించింది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రాక్‌మన్ పరిశ్రమలో ఒకేసారి వందలాది మందిని నిర్బంధించి ఉద్యోగులను తొలగించారు. ఇలాంటి నిర్బంధాలనూ ధైర్యంగా తట్టుకుని సిఐటియు పురోగమించింది. సిఐటియు నేతృత్వంలో ఈ కాలంలో అనేక గొప్ప విజయాలనూ సాధించింది. 38 నెలలుగా పోరాడి టైం స్కేలు సాధించిన ఘనత టిటిడి అటవీకార్మికులకు దక్కింది. ఎక్కడ ఏ కార్మికుడికి అన్యాయం జరిగినా నేనున్నానంటూ ఎర్రజెండా నిలబడింది. అనేక పోరాటాలు నాయకత్వం వహించి విజయవంతమయ్యేలా అండగా నిలవగలిగాం. ఇక రానున్న కాలంలో మరిన్ని నిర్బందాలు పెరగనున్నాయి. అదే సందర్భంలో ఉద్యమాలు పెరగబోతోంది. ఇలాంటి ప్రత్యేక పరిస్థితుల్లో దేశంలో ఎన్నికలు ఏడు విడుతల్లో జరుగుతున్నాయి. జూన్ 4 నాటికి ఫలితాలు రాబోతోంది. ఇంత పెద్దఎత్తున ప్రజలు, ఓటింగ్‌లో పాల్గొనే ఓటర్లు ఉన్న దేశం ప్రపంచంలో ఇంకోటి లేదు. ఇలాంటి తరుణంలో జరుగుతున్న ఈ ఎన్నికలు అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ బిజెపిని చిత్తుగా ఓడించి, ఇండియా ఫోరంను గెలిపించుకోవాలని సిఐటియు పిలుపునిస్తోంది. " అంటూ కందారపు మురళి పేర్కొన్నారు.

1ST MAY
మేడే
శుభాకాంక్షలు
ప్రొ॥ సి.మునిరత్నం

కార్మిక సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు మేడే శుభాకాంక్షలు
కష్టేపలి అనే నినాదంపైన కార్మిక సోదరులకు, మరియు
సోదరీమణులకు
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్పన్ పైప్స్
పానగల్, మిట్టకండ్రిగ, శ్రీకాళహస్తి, సెల్: 9989947231, 8019524579

HOTEL HARIPRIYA
NONVEG VEG
Kesavayanagunta, Tirupati PHONE: 0877-2282421

కార్మికులకు, కర్షకులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ
శుభాకాంక్షలు

గంగవరం మండల ప్రజలకు,
కార్మికులకు, కర్షకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ
శుభాకాంక్షలు
1ST MAY

టి. కీర్తన
D/o. Suresh

టి. ఈశ్వర్ కార్తికేయ
S/o. Suresh

మేడే
శుభాకాంక్షలు

మన సందప- మన సంపద
అడవికి నిప్పు-మానవాళికి ముప్పు
చెట్లు నాటుదాం - భావితరాలకు కాపాడుకుందాం
చెట్లు ఉంటేనే క్షేమం-లేకుంటే క్షామం

ఆర్.జయశంకర్
ఎఫ్.ఆర్.ఓ

వై.సి.రెడ్డి
డి.ఆర్.ఓ

డి.క్రిష్ణ ప్రసాద్
డి.ఆర్.ఓ

సి.పుల్లయ్య
డి.ఆర్.ఓ

ఇ.బాబు ప్రసాద్
ఎఫ్.ఆర్.ఓ

అటవీ శాఖ సిబ్బంది, కుప్పం రేంజ్

ప్రపంచ కార్మిక దినోత్సవ
శుభాకాంక్షలు

కార్మిక సోదరులకు, వారి కుటుంబ
సభ్యులకు మేడే శుభాకాంక్షలు
కష్టేపలి అనే నినాదంపైన
కార్మిక సోదరులకు మరియు
సోదరీమణులకు అంతర్జాతీయ
కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

ప్రొ॥ ఎ. వెంకటాద్రి

వి.ఎస్.ఆర్. బ్రిక్స్
కనపర్తి రోడ్, శ్రీకాళహస్తి, సెల్: 9848583502

ప్రపంచ కార్మిక దినోత్సవ
శుభాకాంక్షలు

సుళ్ళూరుపేట ప్రజలకు, కార్మిక సోదరులకు, వారి కుటుంబ
సభ్యులకు మేడే శుభాకాంక్షలు కష్టేపలి అనే నినాదంపైన
కార్మిక సోదరులకు మరియు సోదరీమణులకు
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

సి.పి.యం. మరియు సి.ఐ.టి.యు శాఖలు
సుళ్ళూరుపేట

ప్రపంచ కార్మిక దినోత్సవ
శుభాకాంక్షలు

వెంకటగిరి ప్రజలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, కార్మికులకు, మరియు మా కస్టమర్లకు
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

శ్రీనివాసులు ఫిల్లింగ్ స్టేషన్
పెయ్యల శ్రీనివాసులు, M.Tech.,
హెచ్.పి.సి.యల్. డీలర్,
తిరుపతి రోడ్డు, వెంకటగిరి

ఎమ్మెల్యేగా గెలిపించండి.. అభివృద్ధి చేస్తా..

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉయ్యాల రామకృష్ణారావు

ప్రజాశక్తి -కోట : గూడూరు డివిజన్ పరిధిలో ప్రతి ఒక్కరికీ తెలిసిన వాడినని, కాంగ్రెస్ ఎమ్మెల్యేగా తమను గెలిపిస్తే గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రముఖ సీనియర్ డాక్టర్ ఉయ్యాల రామకృష్ణారావు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు ఇండియా ఫోరం తరపున కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం అధిష్టానం అవకాశం ఇచ్చిందన్నారు. 30 సంవత్సరాలుగా గూడూరు, కోటలో నివసిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఉన్నానని తెలిపారు. ప్రతి ఒక్కరికి పరిచయమైన వ్యక్తినని, తమ మామ డాక్టర్ ఎం రమణయ్య గూడూరు డివిజన్ పరిధిలోని కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు, గూడూరు తదితర ప్రాంతాల్లో కొన్ని వేల ఆపరేషన్లు ఉచితంగా చేసిన ఘనత ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కులాలకు మతాలకు ప్రాంతీయ, భావాలకు అతీతంగా దేశ సేవ పరమావధిగా ప్రజా ధ్యేయమే ముఖ్య ఉద్దేశంగా సాగుతున్న జాతీయ పార్టీ కాంగ్రెస్ అన్నారు. అలాంటి పార్టీకి ఓటు వేసి తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి చింతా మోహన్, గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

సత్యవేడు బరిలో 15 మంది

ప్రజాశక్తి - సత్యవేడు: తిరుపతి జిల్లా సత్యవేడు అసెంబ్లీ స్థానంలో మొదట 24 మంది అభ్యర్థు లు నామినేషన్ దాఖలు చేయగా నామినేషన్ల పరిశీలనలో 7 నామినేషన్లు తిరస్కరించగా 17 మంది అభ్యర్థు లు బరిలో నిలిచారు. సోమవారం నామినేషన్ల ఉప సంహరణ రోజు ఇద్దరు అభ్యర్థులు జెడ్డా నాగ దుర్గ మేఘన, బత్తెయ్య నామినేషన్‌లు ఉపసంహరించుకోవడంతో 15 మంది అభ్యర్థులు సత్యవేడు అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు. వారిలో గుర్తింపు పొందిన ప్రధాన పార్టీలు నలుగురు కాగా, రిజిస్టర్ అయిన పార్టీలు ఇద్దరు , 9 మంది స్వతంత్ర అభ్యర్థులు నిలిచారు. వారికి ఎన్నికల గుర్తులు కేటాయించారు. టిడిపి కె.ఆదిమూలం కు సైకిల్ గుర్తు, వైసిపి అభ్యర్థి నూక తోటి రాజేష్ కు సీలింగ్ ఫ్యాన్ , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి బాల గురవం బాబుకు హస్తం గుర్తు కేటాయించారు. బహుజన్ సమాజ్ అభ్యర్థి సి నంద్రి యంకం ఏనుగు గుర్తు, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి వి కిరణ్ కు బ్యాటరీ టార్చ్ గుర్తు కేటాయించారు. లిబరేషన్ కాంగ్రెస్ అభ్యర్థి జి విజయ్ కుమార్‌కు బావి గుర్తు, ఇండిపెండెంట్ అభ్యర్థులైన సి కిరణ్ కుమార్‌కు బ్యాట్స్ మెన్ గుర్తు కేటాయించారు. కోగిల వెంకటాచలంకు కుండ గుర్తు, కోళ్ల విజయ్ కుమార్‌కు ఉంగరం గుర్తు, ఎన్ చెంగయ్యకు పనసకాయ గుర్తు కేటాయించారు. యాతాటి రమేష్ బాబుకు గన్నా కిసాన్ గుర్తు, కె రాఘవయ్యకు బ్యాట్ గుర్తు, జె రాజశేఖర్‌కు రూమ్ కూలర్ గుర్తు, వెట్టి వెంకటేష్ కు క్యారం బోర్డు గుర్తు కేటాయించారు. వేంపల్లి కృష్ణారావుకు పండ్ల బుట్ట గుర్తు, కేటాయించారు. సత్యవేడు అసెంబ్లీ స్థానానికి 15 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు.

65 మంది ఫార్మసీ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి -రామచంద్రాపురం: ప్రాంగణ నియామకాలలో 65 మంది సెవెన్ హిల్స్ ఫార్మసీ విద్యార్థు లకు హైదరాబాదుకు చెందిన దివీస్ లేబోరేటరీస్ సంస్థలో ఉద్యోగాలకు ఎంపికై నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు తెలిపారు. మండలంలోని వెంకట్రా మాపురం సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో దివిస్ లేబో రేటరీస్ సంస్థ ప్రతినిధులు అమర్నాథ్, పూర్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం నియామక ప్రక్రియ నిర్వహిం చారు. ఫైనల్ ఇయర్ బి ఫార్మసీ విద్యార్థులు 100 మంది హాజరయ్యారు. నియామ కపు ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు రాత, సాంకేతిక, వ్యక్తిత్వ, మౌఖిక పరీక్షలు నిర్వహించి, అందులో అత్యు త్త మ ప్రతిభ చూపిన 65 మంది విద్యార్థు లను ఎంపి క చేసు కున్నట్లు అమర్నాథ్, పూర్ణ ప్రసాద్‌లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాంగణ నియామ కాలలో ఎంపికైన

ఉద్యోగాలకు ఎంపికైన సెవెన్‌హిల్స్ ఫార్మసీ విద్యార్థులు

సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల విద్యార్థులకు సంవత్స రానికి రూ. 2.5 లక్షలు వేతనంగా నిర్ణయించి నియా మకపు పత్రాలు అందించారు. ఉద్యోగా లకు ఎంపి కైన విద్యార్థిని విద్యార్థులకు కరస్పాండెంట్ ఎం సుమలత, కళాశాల బోధ, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

చౌక దుకాణ ఎండియు ఆపరేటర్లకు అవగాహన

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మే నెలకు సంబంధించి 1వ తేదీ నుండి చౌక దుకాణం బియ్యం పంపిణీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో యండియు ఆపరేటర్‌లకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దారు చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ వారి వారి పరిధిలో నేటి నుండి పంపిణి చేయవలసిన చౌక దుకాణాల్లో స్టాక్ వుందో లేదో సరి చూసుకోవాలని, అన్ని చౌక దుకాణాలు గతంలో మాదిరే ఆయా యంయల్‌యస్ పాయింట్ పరిధి లోకి చేర్చారని తెలిపారు. ఈ ప్రక్రియ కారణంగా యంయల్ యస్ పాయింట్ నుండి చౌక దుకాణాల లిఫ్టింగ్‌లో కొంత జాప్యం జరుగుతోందని, అందరూ యంయల్‌యస్ పాయింట్ ఇన్ ఛార్జ్ లకు నేటి నుండి పంపిణీ కానున్నందున గతంలో కాకుండా మే నెల పంపిణీ వరకు ప్రతి యండియు పరిధిలో ఏదో ఒక చౌక దుకాణం పంపిణీ నిమిత్తం అన్ని విధాలా సిద్ధంగా వుండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు రాగిపిండి యం యల్ యస్ పాయింట్ లకు అప్పగించి వారి చౌక దుకాణం పరిధిలో బ్యాక్ లాగ్ నుండి రాగి పిండి తొలగించిన వివరాలు గ్రూప్‌లో వుంచామని తెలిపారు.

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను గెలిపించాలి: నూకతోటి రాజేష్

బుచ్చినాయుడు కండ్రిగ: పేద, మధ్య తరగతి వారికి సంక్షేమ పథకాలు మళ్లీ ఆగకుండా అందాలంటే రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తేనే సాధ్యమని సత్యవేడు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నూక తోటి రాజేష్ అన్నారు. సోమవారం మండలంలో ఆలత్తూరులోని అంకాలమ్మ ఆలయంలో బుచ్చినాయుడు కండ్రిగ మండల నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. పుత్తేరి, ఆలత్తూరు, పల్లమాల, పార్లపల్లి పంచాయతీలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరని సుధాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ప్రసాద్ పాల్, గురవయ్య, తలారి పెట్టు ప్రసాద్, హరినాథ్ రెడ్డి, సాయి నాడు రవి రెడ్డి , ఒత్తూరు సర్పంచి దయాకర్, వైసిపి సీనియర్ నాయకులు వైయస్సార్ సోషల్ మీడియా వైఎస్ఆర్ యువత ముని రాజా, హేమంత్, కారం వెంకటేష్ పాల్గొన్నారు.

రామచంద్రాపురం: చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ఈ ఎన్నికలలో ఓట్లేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే తన తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లాగా నిస్వార్థంగా సేవలందిస్తానని చంద్రగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అనుపల్లి పంచాయతీలో కొడుకు మోహిత్ రెడ్డి, చిట్టత్తూరు కాలేపల్లి గ్రామ పంచాయతీలో తల్లి చెవిరెడ్డి లక్ష్మిలు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు బొప్పరాజు పల్లి నుండి స్కూటర్ ర్యాలీలు నిర్వహించారు. స్థానిక వైసీపీ నాయకులు బోడి రెడ్డి నిరంజన్ రెడ్డి, ఎద్దల చంద్రశేఖర్ రెడ్డి, అప్పన మోహన్, ఆవుల గోవర్ధన్ లు గజ పూలమాలతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి, మాజీ ఎంపీపీ అత్తూరు దామోదర్ రెడ్డి, తాతిరెడ్డి వెంకటరెడ్డి, యశ్వంత్ రెడ్డి, ధనంజయ రెడ్డి, కానాల ముని కృష్ణారెడ్డి, ఎస్ దేవరాజు రెడ్డి, వై దొరస్వామి రెడ్డి, నాయకులు కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

కోట : కోట మండలంలోని గోవిందపల్లి పాలెంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని కలిసి వైసిపికి ఓటు వేసి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని మాజీ జెడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్ కోరుతూ వైసిపి కరపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ఉప్పల ప్రభాకర్ గౌడ్, ఇన్నమాల వెంకటాద్రి, గ్రామ కాపులు పెద్ద మస్తానయ్య, నాగయ్య, వెంకటేశ్వర్లు, గోవిందపల్లి పాలెం యువకులు పాల్గొన్నారు.

సంత సాకుతో సర్వం దోచేస్తున్నారు..!

నిరసనగా వ్యాపారుల ధర్నా

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: నారాయణవనం మండలం కేంద్రం చావిడి ప్రాంగణంలో ప్రతి వారం జరిగే సంతలో సంత వేలం పాటతో సర్వం దోచేస్తున్నారు. చావడి ప్రాంగణంలో మంగళవారం జరిగే సంత పంచాయతీ అభివృద్ధి కోసం రెండు లక్షల వేలం పాట పాడారు. ఈ సంతకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి చిన్న, సన్న కారు వ్యాపారస్తులు వస్తూ ఉంటారు. వీరి దగ్గర వేలం పాటలో పాడిన వ్యక్తి తన అనుచరులతో బుట్టకి 50 రూపాయలు వసూలు చేసుకోవాలని అధికారులు నిర్ణయిస్తే అధికారులకు తెలియకుండా రోజుకో విధంగా పూటకో విధంగా దోచుకున్నట్టుగా చిరు వ్యాపారస్తుల దగ్గర బుట్టకి రూ.300 నుండి రూ.500 దాకా దోచుకుంటున్నారు. ఇది ఏమిటని వ్యాపారస్తులు అడగక వ్యాపారస్తులపై వేలంపాట పాడిన అనుచరులు మంగళవారం జరిగిన సంతలో వ్యాపారస్తులను నోటికి వచ్చినట్టు తిట్టి వారిపై చేయిచేసుకోవడానికి ప్రయత్నించగా సంతలో ఉన్న చిన్న సన్నకారు వ్యాపారస్తులందరూ ధర్నా చేపట్టారు. ఇది తెలుసుకున్న స్థానిక మండల అధికారులు పోలీస్ శాఖ అధికారుల సాయంతో సంఘటనా స్థలానికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వ్యాపారుస్తులతో మాట్లాడి సమస్య లేకుండా సంతను ఏదో చేయగా జరిపామని తెలిపారు.

అధిక రుసుం వసూలును నిరసిస్తూ ధర్నా నిర్వహిస్తున్న వ్యాపారులు

అక్రమాలు తప్ప రోజా నగరికి చేసిందేమీ లేదు: గాలి భానుప్రకాష్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: రోజా ఇసుక, మట్టి, క్వారీ వాళ్లను, భూ అక్రమాలు చేసు కొని దోచుకుని దాచుకోవడం తప్ప నగరికి చేసిందేమీ లేదని నగరి నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ అన్నారు. రూరల్ మండల పరిధిలోని రామసముద్రం, తిరుమలకుప్పం, కెబిఆర్ పురం పంచాయ తీలలో నగరి నియోజకవర్గ గాలి భాను ప్రకాష్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజా అక్రమాలు తప్ప నగరి నియోజకవర్గానికి చేసిందేమీ లేదని, ఈ ఎన్నికల్లో అభివృద్ధి చేసేవారిని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి చిత్తూరు పార్ల మెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, రూరల్ అధ్యక్షులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి బాలాజీ, నాయకులు ఏలుమలై అమ్ములు, ఎస్ మోహన్ రాజు, మహేష్, బుజ్జి బాబు, యువ కులు మహిళలు పాల్గొన్నారు.

వడమాల పేట మండలం శ్రీ బొమ్మరాజపురం గ్రామపంచాయతీ లో ఆ గ్రామ సర్పంచ్ మణి రాజు టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాల ద్వారా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, మండల పార్టీ అధ్యక్షుడు జానా వెంకటయ్య, పార్లమెంట్ అధికారి ప్రతినిధి ధనుంజయ నాయుడు, ప్రధాన కార్యదర్శి హేమావతి, నియోజవర్గ జనసేన ఇన్‌ఛార్జి మెరుపుల మహేష్ పాల్గొన్నారు.

పుత్తూరులో ప్రచారం నిర్వహిస్తున్న గాలి భాను ప్రకాష్

కోట : రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ చంద్రబాబు నాయు డుని గెలిపించి సీఎం ను చేయాలని టిడిపి తిరుపతి పార్లమెం ట్ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్ కోరారు. మంగళవారం కోట మండలంలోని పలుచోట్ల టిడిపి నాయకులు ప్రచారం నిర్వహించారు. మహిళ లందరూ కలిసి చంద్రబాబు నాయుడుకి ఓటు వేసి ఎన్నుకోవాలని షేక్ జలీల్ అహ్మద్ అభ్యర్థించారు. టిడిపి ప్రభుత్వం వస్తే అభివృద్ధి ఎలా వుంటుందో ఓటర్లకు వివరించారు. ప్రజలకు ఉపయోగపడేలా మ్యానిఫెస్టో పథకాలు

కోటలో

వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తీగల సురేష్ బాబు పాల్గొన్నారు.

సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలోని పలు గ్రామాల్లో టిడిపి కూటమి అభ్యర్థి కోనేటి ఆదిమూలం మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఎన్ని జిమ్మిక్కులు చేసినా... ఎంతమందిని బెదిరించినా రానున్న ఎన్నికల్లో ఉమ్మడి కూటమిదే విజయమని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. ఏ సమస్య ఉన్నా తనతో టిడిపి నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు తెలిపితే పరిష్క రిస్తానన్నారు. వారి సూచనలు, సలహాలు అమలు చేస్తానని పేర్కొన్నారు.

వారి సేవలు అమూల్యం

ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కె సంతోష రావు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ చీఫ్ జనరల్ మేనేజర్లుగా ఉద్యోగ విరమణ చేస్తున్న వి సురేష్ కుమార్, కే విజయ్ కుమార్ రెడ్డి, జనరల్ మేనేజర్ బి. చంద్రశేఖర రావుల సేవలు అమూల్యమని ఆ సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె సంతోష రావు పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో వారు వినియోగ దారులకు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని అనెక్స్ బిల్డింగ్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో డైరెక్టర్లు ఎన్విఎస్ సుబ్బరాజు, కె. శివప్రసాద రెడ్డి మాట్లాడుతూ సురేష్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర రావు సిబ్బందితో మమేకమై విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి తమ వంతు చేయూతను అందించారని తెలిపారు. వారి శేష జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. చీఫ్ జనరల్ మేనేజర్ల హోదాలో ఉద్యోగ విరమణ పొందిన వి. సురేష్ కుమార్, కే. విజయ కుమార్ రెడ్డి, జనరల్ మేనేజర్ హోదాలో ఉద్యోగ విరమణ పొందిన బి. చంద్రశేఖర రావులు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో విధుల నిర్వహణలో తమకు సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని సంస్థ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలు, దుశ్శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, డి.ఎస్. వర కుమార్, పి. అయూబ్ ఖాన్, కె. గురవయ్య, వై. లక్ష్మీ నరసయ్య, కె.ఆర్.ఎస్. ధర్మ జ్ఞాని, సిజియం (ఎఫ్ఎసి) కె. ఆది శేషయ్య, ఓఎస్ డి శ్రీనివాసులు, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, శోభా వాలెంటీనా, మురళి, సురేంద్ర రావు, గోపాల కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాసులు, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ యం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

టిడిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: పెళ్లకూరు మండలం లోని శిరసనం బేడులో మంగళవారం టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. సూళ్లూరుపేట నియోజకవర్గ ఉమ్మడి శాసనసభ అభ్యర్థి డాక్టరు నెలవల విజయ శ్రీ, మాజీ ఎఎంసి ఛైర్మన్ శిరసనం భేటీ విజయభాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేలవల విజయ్ శ్రీ మాట్లాడుచూ శిరసనం భేటీ గ్రామ సమస్యలను సత్వర పరిష్కారించి అభివృద్ధికి దోహదపడతామని తెలిపారు. తనను ఎమ్మెల్యేగా, ఎంపి అభ్యర్థి వరప్రసాద్ గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రసిడెంట్ సంచి కృష్ణయ్య, యువ నాయకుడు కళ్యాణ్ రెడ్డి , ఎద్దుల నరేంద్ర రెడ్డి, రంగినేని కృష్ణయ్య, ఉయ్యాల ప్రవీణు, హరిబాబు రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్ నాయుడు పాల్గొన్నారు.

పింఛనుదారులు సచివాలయం వద్దకు వెళ్లొద్దు: ఎంపిడివో

ప్రజాశక్తి -కెవిబిపురం: మే నెల పింఛన్ల కోసం లబ్ధిదారులు సచివాలయాల వద్దకు వెళ్లొద్దని ఎంపిడివో రెడ్డెయ్య సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 6,873 మందికి పెన్షన్లు ఇవ్వాల్సి ఉండగా ఇందులో ప్రత్యేక ప్రతిభావంతులు, తల సేమియా, డయాబెటిస్ సంబంధిత 1,770 మంది పింఛనుదారులకు ఇంటి వద్దకే అందిస్తామని తెలిపారు. మిగిలిన 5,103 పింఛన్ దారులకు ఆధార్ కార్డ్ అనుసంధాన ఖాతాలకు జమ చేస్తామన్నారు. అలా ఖాతాలలో జమ కానీ వారికి మే నెల 2,3 తేదీల్లో ఇంటి వద్దకి సచివాలయ సిబ్బంది ద్వారా అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని మండుటెండల్లో సచివాలయాలకి రావద్దని మనవి చేస్తూ ప్రజలు ఎండాకాలంలో వడదెబ్బకు గురి కావద్దని మండల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

ప్రజా సంక్షేమం జగన్‌కే సాధ్యం: వైసిపి

ప్రజాశక్తి-డక్కిలి: సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరో సారి అధికారంలోకి వస్తేనే ప్రభుత్వ సంక్షేమ ఫథకాలు అన్ని వర్గాలకు అందుతాయని మండల జెసిఎస్ కన్వీనర్ సి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెలుకల్లు పంచాయతీలో వైసిపి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజాగా వైసీపీ ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రజలందరికీ మరింత మేలు జరిగేలా ఉందని స్పష్టం చేశారు. వైసిపి వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, తిరుపతి ఎంపీ అభ్యర్థి ఎం గురుమూర్తి ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వై సిపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మధు రెడ్డి పాల్గొన్నారు.

"మే" డే శుభాకాంక్షలు
సూర్యకాంతి ప్రగతికి అవసరం-కార్మికునికి భద్రత అవసరం.
'శ్రమయేవ జయతే' అని నిరంతరం శ్రమిస్తూ
అంతులేని సంపద సృష్టికి కారకులవుతూ...
నేడు ఇటుక బట్టీ కార్మికులందరికీ
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

తాండారెడ్డి
వై.టి.ఆర్.బ్రిక్స్
కనపర్తి రోడ్, శ్రీకాళహస్తి, సెల్:9959482634

ప్రపంచ కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు

కార్మికులకు, కర్షకులకు, అధ్యాపకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రపంచ కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి మంచి విద్యను పొందండి
బండారు శరత్చంద్రశేఖర్, M.A., B.Ed.,
జూనియర్ లెక్చరర్ మరియు ప్రిన్సిపాల్ (FAC)
ప్రభుత్వ జూనియర్ కళాశాల, బొమ్మసముద్రం, చిత్తూరు జిల్లా
అధ్యాపక బృందం
బొమ్మసముద్రం

S.Mohamed Shabi
కార్మికులకు
Cell : 9705510324
మేడే శుభాకాంక్షలు
PERFECT ENGINEERS AND CONSULTANTS
(PROCESS PLANTS AND UTILITIES DESIGNING AND FABRICATION)
No:11-9,Dargah Compound,Opp:CRS(SC Railway)
Tirupathi Road,Renigunta,Chittoor Dt.A.P-517520
E-mail:mdshabi@yahoo.co.in. pectpt@yahoo.co.in

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
కుటుంబంకోసం, సమాజంకోసం, దేశ ప్రగతికోసం, అహర్నిశలు కష్టపడుతున్న కార్మిక సోదర సోదరీమణులకు, అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
ENNOR
ENNORMUDS & CHEMICALS
(100% EOU)
No-7, Industrial Estate, Settipalli Post,
Tirupati - 517 506

GSTIN: 37AAUFS4743C1ZV
S.Venkatesh Gupta S.Mohan Gupta
SRI VISHNU BHAVAN A/C
High Road, Chittoor - 517 001 (A.P.)
S.M.G. 9440931575 S.A.G.9440273452
S.V.G. 9494070586 S.220545 R.235036
సూర్యకాంతి ప్రగతికి అవసరం కార్మికునికి భద్రత అవసరం
శ్రమయేవ జయతే అని నిరంతరం
శ్రమిస్తూ అంతులేని సంపద సృష్టికి కారకులమవుతున్న
కార్మిక సోదరసోదరీమణులందరికి
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
మేడే శుభాకాంక్షలు

మేడే శుభాకాంక్షలు
సూర్యకాంతి ప్రగతికి అవసరం కార్మికునికి భద్రత అవసరం
శ్రమయేవ జయతే అని నిరంతరం
శ్రమిస్తూ అంతులేని సంపద సృష్టికి కారకులమవుతున్న
కార్మిక సోదరసోదరీమణులందరికి
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
చిత్తూరు జిల్లా కమిటీ

"మే" డే శుభాకాంక్షలు
కార్మిక సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు మేడే శుభాకాంక్షలు
కష్టేఫలి అనే నినాదంపైన
కార్మిక సోదరులకు మరియు
సోదరీమణులకు అంతర్జాతీయ
కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

పి.యం.శేఖర్ యాదవ్
కె.వి.బి.పురం మండలం

ప్రతి పేద కుటుంబానికీ ఆపన్న 'హస్తం' : డాక్టర్ రాజేష్ నాయుడు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రతి నిరుపేద కుటుంబానికి ఆపన్న హస్తం అందిస్తామని ఇండియా ఫోరమ్ శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని భాస్కర్ పేట, బహదూరుపేట ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిజెపి పాలనలో దేశం, వైసిపి పాలనలో రాష్ట్రం ఎలా పతనావస్థకు చేరుకున్నాయో ప్రజలకు వివరించారు. దేశాన్ని రాష్ట్రాన్ని

సర్వనాశనం చేసిన బిజెపితో జతకట్టిన టిడిపి జనసేనలు కూడా ద్రోహులేనని విమర్శించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే నా అన్న దాన్ని పక్కన బెట్టి మనం అనే రీతిగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.





మరో ప్రపంచం,
మరో ప్రపంచం,
మరో ప్రపంచం పిలిచింది!
పదండి ముందుకు,
పదండి త్రోసుకు!
పోదాం, పోదాం పైపైకి!

కదం త్రొక్కుతూ,
పదం పాడుతూ,





పర్యావరణ హిత శ్రీ 'సిటి'

కాలుష్య రహిత,ఆహ్లాదకర వాతావరణం
సామాజిక బాధ్యతలోనూ పారిశ్రామికవాడలకు ఆదర్శం

ప్రజాశక్తి - తిరుపతి
బ్యూరో

ప్రస్తుత ఆధునిక సమాజంలో పర్యావరణ పరిరక్షణ పెను సవాలుగా మారింది. పర్యావారణాన్ని దెబ్బతీసే ప్రధాన హాని కారకాలలో పారిశ్రామీకరణ కూడా ఒకటి. పరిశ్రమలనగానే ఆ ప్రాంతంలో పర్యావరణం పాడవుతుందని, వాయు, శబ్ద కాలుష్యం పెరుగుతాయని పలువురి భావన. అయితే, శ్రీసిటీని దీనికి పూర్తిగా భిన్నమైనదిగా చెప్పవచ్చు. ఇక్కడ భారీ పరిశ్రమలే కాదు, వాతావరణం కూడా అందరినీ ఆకట్టుకుంటుంది. ఇప్పటికే 'స్త్రీ సిటీ', 'గ్రీన్ సిటీ' గా పిలవబడుతున్న ఈ ఏకీకత పారిశ్రామిక నగరం నేడు పర్యావరణహిత సిటీగా కూడా మారిందనడంలో అతిశయోక్తి లేదు.

దేశంలో, రాష్ట్రంలో ఆదర్శవంతమైన, అతి వేగంగా అభివద్ధి చెందుతున్న మెగా పారిశ్రామికవాడ శ్రీసిటీ, పర్యావరణహిత చర్యల్లోనూ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. కాలుష్య నివారణతో పాటు పచ్చదనం, పరిశుభ్రత, నీటి సంరక్షణ ఇతర పలు పర్యావరణ ప్రమాణాల పెంపు కోసం అనేక కార్యక్రమాలు ఇక్కడ చేపడుతున్నారు. ప్రత్యేకించి పర్యావరణ ఇంజనీరింగ్ పట్టభద్రుడైన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అనుభవం, అభిరుచి, మార్గనిర్దేశం ఈ పారిశ్రామికవాడ పర్యావరణ హితంగా మరింత ముందడుగు వేయడానికి దోహదం చేస్తోంది.

సోలార్ పవర్

ప్రత్యామ్నాయ విద్యుత్ ఉత్పత్తి కొరకు 10 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఇది ఆంధ్రప్రదేశ్‌లోని అతిపెద్ద సౌర విద్యుత్ ప్లాంట్‌లలో ఒకటి. కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడే స్వచ్ఛమైన విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. శ్రీసిటీ కార్యాలయాలకు, వీధి దీపాలకు, మరిన్ని అవసరాలకు ఈ సోలార్ పవర్ వినియోగిస్తున్నారు. దీంతోపాటు, పారిశ్రామిక భవనాల పైకప్పుపై ఏర్పరచిన సౌర ఫలకాల ద్వారా ఉత్పత్తైన సౌర విద్యుత్తును ఆయా పరిశ్రమలలో వివిధ అవసరాల కొరకు

వినియోగిస్తున్నారు.

వేస్ట్ మేనేజ్‌మెంట్

శ్రీసిటీలో మురుగునీరు, ఇతర వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను సమర్థవంతంగా అమలుచేస్తున్నారు. మురుగునీటిని శుద్ధిచేసి చెట్ల పెంపకం, ఇతర అవసరాలకు వాడతారు. చెత్తా చెదారం, బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను శుద్ధిచేసి చెట్లకు ఎరువులుగా, మిగులు ఆహార పదార్థాలను బయోమెథనేషన్ యంత్రం ద్వారా వంట గ్యాస్ గా తయారుచేసి స్థానిక అవసరాలకు వినియోగిస్తున్నారు. శ్రీసిటీలో, పరిసర ప్రాంతాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నారు.

నీటి సంరక్షణ

శ్రీసిటీలో నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా వర్షపు నీటిని నిల్వ చేసేందుకు కిలోమీటర్ల పొడవునా కాలువలు, రిజర్వాయర్‌లు నిర్మించారు. నీటిని శుద్ధి చేసి సమగ్ర నీటి సంరక్షణ చర్యలను అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమాలు ద్వారా ఇక్కడ నీటి వినియోగం తగ్గి భూగర్భజల స్థాయి పెరిగింది.

గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్

శ్రీసిటీ క్యాంపస్ చుట్టూ గ్రీన్ బెల్ట్‌ను విస్తతంగా అభివద్ధి చేస్తున్నారు. దీని వలన స్వచ్ఛమైన గాలి అందుతూ ఆహ్లాదకరమైన వాతావరణం చోటుచేసుకుంది. ఇప్పటివరకు 10 లక్షలకు పైగా చెట్లు నాటడం పూర్తిచేయగా, మొత్తం 50 లక్షలు చెట్లు పెంపకం లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. ఏటా పర్యావరణ దినోత్సవం సందర్భంగా శ్రీసిటీ పరిసరాలు, పరిశ్రమల ఆవరణలో పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

సస్టైనబుల్ ట్రాన్స్‌పోర్టేషన్

శ్రీసిటీ తన ఉద్యోగుల కోసం పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్, సైక్లింగ్ వినియోగాన్ని ప్రోత్సహిస్తుంది. ఎలక్ట్రిక్ వాహనాల రాకపోకలను నిర్వహిస్తోంది.

సామాజిక బాధ్యత:

సామాజిక బాధ్యతగా తమ ఉద్యోగులు, ఇతర పరిసర ప్రాంతవాసుల సౌకర్యార్థం పలు సామాజిక భాద్యత చర్యల అమలుకు శ్రీసిటీ కట్టుబడి ఉంది. ఈ ప్రాంతంలో విద్య, వైద్య సదుపాయాలను మెరుగుపరచడం, స్థానిక వ్యాపారాలకు మద్దతు ఇవ్వడం, ఇతర కమ్యూనిటీ అభివద్ధి కార్యకలాపాలకు పెద్దపీట వేస్తుంది. శ్రీసిటీ సుస్థిర పర్యావరణ హిత కార్యక్రమాలు ఇక్కడ వ్యాపార అనుకూల వాతావరణాన్ని మరింత ప్రోత్సహిస్తుంది. శ్రీసిటీలోని వినూత్న వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలు, నీటి నిర్వహణ చర్యలు, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం ఇతర పారిశ్రామిక పార్కులు అనుసరించడానికి ఒక చక్కని ఉదాహరణగా మారింది. శ్రీసిటీ పర్యావరణ హిత చర్యలకు గుర్తింపుగా ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి) కు చెందిన ప్రతిష్టాత్మక 'గ్రీన్ సిటీ గోల్డ్ రేటింగ్' అవార్డు శ్రీసిటీకి దక్కింది. నీటి పొదుపు, సంరక్షణ చర్యలకు గాను 2021 లో సిఐఐ నేషనల్ వాటర్ అవార్డు శ్రీసిటీని వరించింది. సుస్థిరమైన పట్టణాభివద్ధి కొరకు శ్రీసిటీ తీసుకుంటున్న అద్భుతమైన చర్యలను గుర్తిస్తూ, బిజినెస్ వరల్డ్ సంస్థ, గత నవంబర్ లో 'ఇండియాస్ మోస్ట్ ఇన్నోవేటివ్ సస్టైనబిలిటీ ప్రాజెక్ట్ ఆఫ్ ది ఇయర్' అవార్డును బహూకరించింది.

బ్యాంకు ఖాతాలకి పింఛను: కమిషనర్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఏప్రిల్ నెలకి సంబంధించి పింఛన్‌ను వారి బ్యాంక్ ఖాతాల్లోనే మే ఒకటవ తేదీ జమ చేస్తారని, అకౌంట్లు లేని పెన్షన్ దారులకి ఇంటివద్దే సచివాలయ సిబ్బంది ద్వారా ఒకటవ తేదీ నుండి ఐదో తేదీ వరకు పంపిణీ చేస్తా మని పుత్తూరు పురపాలక కమిషనర్ కెఎల్ఎం ఎన్ రెడ్డి మంగళవారం పేర్కొన్నారు. పింఛన్ దారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సచివాలయాల వద్ద తిరగాల్సిన అవసరం లేదని కమిషనర్ తెలిపారు.

టిడిపి నుండి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట మండలం వేమాపురం గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్‌కెరోజా సమక్షంలో కుటుంబాలతో సహా మంగళ వారం వైసిపిలో చేరారు. వడమాలపేట మండల నాయకులు శాప్ డైరెక్టర్ యాదవేంద్ర రెడ్డి, తిరుపతి జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పి కిరణ్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ చంద్రారెడ్డి, వేమాపురం వైసిపి నాయకులు షణ్ముగం, వార్డు మెంబర్ చంద్రయ్య ఆధ్వర్యంలో వేమాపురానికి చెందిన టిడిపి నాయకులు వెంకటయ్య, వెంకటపతి, కొల్లప్ప, మునస్వామి, బాలచంద్రయ్య, రవి, మధు, జనార్ధన్, రాజశేఖర్, సురేష్, మంగయ్య తదితర 25 కుటుంబాలకు చెందిన వారు వైసిపిలో చేరారు.రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి ప్రచారం

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి మండలంలో వైసిపి మండల అధ్యక్షులు కాల్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాల్తిరెడ్డి మాట్లాడుతూ మే నెల 13 వ తేదీ జరిగే ఎన్నికల్లో మన అభ్యర్థి నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి కీ, ఎంపీ అభ్యర్థి మద్దెల గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సదానంద రెడ్డి, జెసిఎస్ వెంకటేశ్వర్లు, నరసింహులు, సాయినాథ్ రెడ్డి ఆ గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు సివిల్స్ ఆశావహులకు అవగాహన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సివిల్స్ పోటీ పరీక్షల్లో ఎలా విజయం సాధించాలన్న విషయాన్ని ఆశావహులకు అవగాహన సదస్సు ద్వారా తెలుపుతున్నామని హైదరాబాదుకు చెందిన నారాయణ ఐఎఎస్ అకాడమీ సీనియర్ మేనేజర్ అనంతకృష్ణ తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి భీమాస్ రెసిడెన్సి హోటల్ లో నిర్వహించే ఈ అవగాహన కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్ర మాజీ చీఫ్ సెక్రటరీ రత్నప్రభ (ఐఎఎస్ అధికారిణి) ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. ఈ సందర్భంగా రత్నప్రభ రాసిన కలెక్టర్ అమ్మ పుస్తకాన్ని ఆవిష్కరి స్తున్నామన్నారు. సివిల్స్ ఆశావహులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డీజీఎం శివనాథ్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

భోజన ప్రియులకు సంప్రదాయ వేదిక

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చిన్నతనంలో మా అమ్మమ్మ వండిన వంటలను ప్రజలందరికీ పరిచయం చేయాలని సంకల్పంతో అమ్మ మ్మ వంటకు ప్రతి రూపంగా 'రాజుగారి రుచులు 'హోటల్ ను ప్రారంభిం చానని ఎస్ -బిఎస్ హెడ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ పివిఎస్. జయచంద్ర రాజు చెప్పారు. ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతికి వచ్చే వివిధ ప్రాంతాల వారికి సాంప్రదాయ పద్ధతులలో నగర పరిధిలోని రామానుజ కూడలి సమీపంలో హోటల్ విస్తా ఆర్కిడ్(రాజుగారి రుచులు)లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రుల సాంప్రదాయ వంటకాలకు మంచి ఆదరణ ఉన్న నేపథ్యంలో ఆంధ్ర, రాయలసీమ, గోదావరి రుచులను అందుబాటులో ఉంచామన్నారు. ఎంపిక చేసిన సుగంధ ద్రవ్యాలు, క్రమ పద్ధతిలో విని యోగించే మసాలాలు, శాఖాహారం, మాంసాహారం, సిపుడ్, తాళి భోజనం, రాజుగారి మీల్ తాళి ఇలా పలు రకాల భోజనం లభిస్తాయన్నారు. మా వంటకాలకు ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో రెండవ బ్రాంచ్ ను ఏర్పాటు చేశామన్నారు.

పోలీసు అధికారులకు సన్మానం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: జిల్లా పోలీస్ శాఖ నుండి ఐదుగురు పోలీసు అధికారులు, ఒక సెబ్ అధికారి ఉద్యోగ విరమణ పొందారు. వారిని స్థానిక పోలీసు అతిథి గృహంలో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ మంగళవారం ఘనంగా సన్మానించి ఆత్మీయ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. చంద్రగిరి పోలీస్ స్టేషన్ ఎఎస్ఐటి గుర్రప్ప, ఈస్ట్ ఏసి వెంకటేశులు నాయుడు, డిసిఆర్‌బి ఏఎస్ ఐ శ్రీధర్, ఏర్పేడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి, వడమాలపేట పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ గంగిరెడ్డి, సెబ్ ఇన్స్పెక్టర్ హేమంత్ కుమార్ మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం అంటేనే నిత్యం ఒత్తిడితో కూడుకున్న ఉద్యోగమని, విధి నిర్వహణలో ప్రజాసేవ కోసం రకరకాలుగా ఎన్నో ఘర్షణలు ఎదుర్కొని సమాజ సేవ కోసం అహర్నిశలు తమ కుటుంబాన్ని కూడా వదిలి సేవ చేశారన్నారు. నేడు ఉద్యోగ విరమణ పొందిన పోలీసులు ఇన్ని రోజులు నిత్యం విధులలో సతమతమయ్యారని, రేపటి నుండి మీరందరూ కుటుంబ సభ్యులతో సంతోషంగా మీ శేష జీవితాన్ని గడపాలని ఆశిస్తున్నానన్నారు. పిల్లలు తమ తల్లిదండ్రులను ఉద్యోగ విరమణ తర్వాత బాగా చూసుకోవాలని, గతంలో కోల్పోయిన ఆనందాలను తిరిగి పొందాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటరావు, సెబ్ ఏఎస్ పి రాజేంద్ర, సెబ్ సూపరింటెండెంట్ శ్రీనివాసాచారి, ఎస్‌బి సిఐ శ్రీనివాసులు, ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధి కారులు, వారి కుటుంబ సభ్యులు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, జిల్లా పోలీసు అధికారులు సంఘం సభ్యులు, సెబ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయండి

నవీన్ కుమార్ రెడ్డి డిమాండు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయాలని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది న్యాయ వాదులకు మాత్రమే సమస్య కాదని ఐదు కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సమస్య అని ప్రతి ఒక్కరూ అధికార ప్రతిపక్ష పార్టీలతో సహా అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలన్నారు. బ్రిటిష్ కాలం నుంచి ప్రజలు స్థిర, చరాస్తుల, వ్యవసాయ భూముల కొనుగోలు, అమ్మకాలు స్టాంపు పత్రాలపై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసి రిజిస్టర్ లో నమోదు చేసుకొని, ఒరిజినల్ పత్రాలను ప్రజలకు ఇచ్చేవారు. అలాంటి పద్ధతికి రాష్ట్ర ప్రభుత్వం మంగళం పాడి తెల్ల కాగితంపై రిజిస్ట్రేషన్ చేసి జిరాక్స్ కాపీ ప్రజలకు ఇస్తామని చెప్పడంలోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు అప్పుల కోసం, ఉచిత పథకాల కోసం భవిష్యత్తులో ప్రజల ఆస్తుల ఒరిజినల్ పత్రాలను ప్రైవేటు బ్యాంకులలో ష్యూరిటీగా చూపించి తాకట్టు పెట్టి రుణాలు పొందితే ప్రజలు తీవ్రంగా నష్టపోతారన్న భయం ఆందోళన ప్రతి ఒక్కరిలో కలుగుతుందన్నారు. ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకొచ్చి, వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయించకపోతే, రాబోవు ఎన్నికలలో పార్టీలకు కుల మతాలకు అతీతంగా, ప్రజలంతా ఏకతాటి పైకి వచ్చి తమ ఓటు హక్కు ద్వారా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చిన ప్రభుత్వానికి కచ్చితంగా గుణపాఠం నేర్పేందుకు 'సిద్ధం"గా ఉన్నారని నవీన్ హెచ్చరించారు.

దేశ ప్రజలకు కాంగ్రెస్ కల్పతరువు

- కాంగ్రెస్ అభ్యర్థి కే శ్రీనివాసు

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): దేశ ప్రజలకు కాంగ్రెస్ కల్పతరువు లాంటిదని, ఎన్డీఏ కూటమిలోని బిజెపి గుండె బరువుల తయారైందని ఇండియా ఫోరం చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కే శ్రీనివాసు పేర్కొన్నారు. మంగళవారం చంద్రగిరి నియోజకవర్గంలోని పాకాల, దామలచెరువు, చంద్రగిరి ప్రాంతాలలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం సాగించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కే శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాలలో ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బిజెపి, వైసిపి ప్రభుత్వాలకు సార్వత్రిక ఎన్నికలలో ఓటు ద్వారా ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందన్నారు.

ఐఐటీల అభివృద్ధిలో బలమైన సహకారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఐఐటీల అభివృద్ధిలో భారత్, జర్మనీల మధ్య బలమైన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తిరుపతి ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ తెలిపారు. ప్రముఖ జర్మన్ ఐఐటీ ఇన్స్టిట్యూట్‌ల నుండి విశిష్ట ప్రతినిధుల బృందం మంగళవారం తిరుపతి ఐఐటీకి విచ్చేసింది. పరిశ్రమలు-విద్యాసంస్థల ద్వారా ద్వైపాక్షిక విద్యా సహకారాన్ని పెంపొందించడానికి ఇండో-జర్మన్ సైన్స్ అండ్ టెక్నాలజీ చొరవతో బెర్లిన్‌లోని భారత రాయబార కార్యాలయం ఈ పర్యటనను సమన్వయం చేసింది. ఈ సందర్భంగా ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కెఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ భారత్, జర్మనీల మధ్య బలమైన సహకారానికి భారీ అవకాశాలున్నాయన్నారు. ఇరు దేశాల మధ్య సహకార చరిత్రను గుర్తు చేస్తూ ఐఐటీ మద్రాస్‌ను స్థాపించడంలో జర్మనీ నుంచి లభించిన సహకారాన్ని ఆయన ప్రస్తావించారు.

విజిఆర్ నిరంతరం పర్యవేక్షణతోనే గుర్తింపు

- హెచ్‌పిసిఎల్ డీలర్

ప్రజాశక్తి-వెంకటగిరి: పెట్రోల్ బంకును తాను నిరంతరం పర్యవేక్షణ చేస్తుండడంతోనే వినియోగ దారుల్లో ప్రత్యేక స్థానం సంపాదించినట్లు వెంకటగిరి, తిరుపతి రోడ్డు హెచ్‌పిసిఎల్ డీలర్ పెయ్యల శ్రీనివాసులు తెలిపారు. మేడే సందర్భంగా 'ప్రజాశక్తి'తో ముచ్చటించారు. కార్మికుల సహకారంతో వినియోగదారుల మన్ననలను పొందు తున్నట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలను ప్రతిరోజూ పరిశీలించి ఎప్పటికప్పుడు కంపెనీ రికార్డుల్లో డెన్సిటీ నమోదు చేస్తామన్నారు. వాహనదారుల తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వ్యాపారభివృద్ధి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఎంటెక్ చేసిన తాను వ్యాపార రంగంలోకి రావడానికి తాను చిన్ననాటి నుండి స్వతంత్రంగా జీవించాలనే ఉద్దేశంతోనే ఈరంగంలోకి అడుగుపెట్టినట్టు తెలిపారు. తక్కువ సమయంలోనే వెంకటగిరి పరిసర ప్రాంత ప్రజలను తన పెట్రోల్ బంకును ఆదరించి ప్రత్యేకంగా గుర్తించినందుకు వారికి ఎంతో కృతజ్ఞుడిగా ఉంటాని తెలిపారు.

రౌడీషీటర్‌కు కత్తిపోట్లు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళంలో రౌడీషీటర్ దిలీప్ అలియాస్ తంబిపై అతని ప్రధాన అనుచరుడు యువరాజ్ కత్తితో దాడి చేసిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు రేణిగుంట మండలం కరకంబాడి పరిధిలోని తారకరామా నగర్ లో రౌడీషీటర్ దిలీప్ నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో వారం క్రితం ఇద్దరి మధ్య ఓ వివాదం ఏర్పడిందని ఆ వివాదాన్ని పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించుకునేందుకు తారకరామా నగర్ నుండి మంగళంకు దిలీప్ అలియాస్ తంబి వచ్చాడు. మధ్యవర్తిత్వం పూర్తి అయ్యాక తిరుగు ప్రయాణం అవు తుండగా యువరాజు తన వెంట తెచ్చుకున్న కత్తితో ఒక్క సారిగా దిలీప్ పై దాడికి దిగాడు. ఈ సంఘటనతో ఆ ప్రాంతంలో ప్రజలు భయాందోళనకు గుర య్యారు. వెంటనే స్పందించిన సమీప వ్యక్తులు దిలీప్‌ను ఆటోలో చికిత్స నిమిత్తం వైద్యశాలకు తీసుకెళ్లారు. దాడి తరు వాత యువరాజ్ తిరుచానూరు పోలీస్ స్టేషన్ లో లొంగి పో యాడు. ఈ ఘటనపై తిరుచానూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పవర్ లూమ్స్‌కు ఉచిత విద్యుత్‌పై హర్షం

ప్రజాశక్తి -పుత్తూరు టౌన్ : పవర్ లూమ్స్ కు నెలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తామని టిడిపి మ్యానిఫెస్టోలో చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల టిడిపి కూటమి నగరి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పుత్తూరు లోని విలేకరులతో మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం నగరి పర్యటన సందర్భంగా చంద్రబాబు నాయుడు పవర్ లూమ్స్ కు ఉచిత విద్యుత్ ఇస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. పాదయాత్ర సందర్భంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సైతం పుత్తూరులో పవర్‌లూమ్స్‌కు ఉచిత విద్యుత్తు అందిసా మని ప్రకటించారని, నేడు మ్యానిఫెస్టోలో పవర్ లూమ్స్‌కు ఉచిత విద్యుత్ ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి గంజి మాధవయ్య, మాజీ ఎంపీపీ డివన్ ఏలుమలై, పట్టణ , రూరల్ పార్టీ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, రవికుమార్ పట్టణ, రూరల్ ప్రధాన కార్యదర్శులు ఎన్ ఎన్ ధనపాల్ , బాలాజీ పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరపాలని ఎన్నికల సంఘానికి తిరుపతి బీసీవై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణవేణి యాదవ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆమె విలేకరులతో మాట్లాడారు. పుంగనూరులో బీసీవై పార్టీకి చెందిన ప్రచార రథాలను స్థానిక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు హింసాత్మక ఘటనలకు దిగుతూ ప్రచార రథాలను తగలబెట్టారన్నారు. అరాచకాల పట్ల ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరించిటును హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేలా ఏర్పాటులో చేయాలని కోరారు.

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

గూడూరు పట్టణ ప్రజలకు, కార్మిక సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు మేడే శుభాకాంక్షలు కష్టేఫలి అనే నినాదంపైన కార్మిక సోదరులకు మరియు సోదరీమణులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

ఎ.ఇంద్రావతి
అధ్యక్షురాలు

బి.యస్.ప్రభావతి
కార్యదర్శి

ఎ.పి.అంగన్‌వాడి వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్, గూడూరు

"మే" డే శుభాకాంక్షలు

కార్మిక సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు
మేడే శుభాకాంక్షలు
కష్టేఫలి అనే నినాదంపైన పనిచేసే కార్మిక
సోదరులకు మరియు
సోదరీమణులకు
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

కీ||శే|| ఇందుకూరు జనార్ధన్ రెడ్డి
సి.ఐ.టి.యు వ్యవస్థాపకులు

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్
చెన్నూరు కమిటీ, గూడూరు

అడవి తల్లికి రక్షణేదీ.!

అగ్నికి ఆహుతి అవుతున్న అటవీ సంపద

- కాలిపోతున్న అడవులు
- కానరాని అటవీ అధికారుల చర్యలు
- అగ్నికి ఆహుతవుతున్న వృక్ష సంపద

ప్రజాశక్తి-సోమల: సోమల అనే పదానికి అర్థం సో అంటే ఎక్కువ మల అంటే తమిళంలో మలై అంటే కొండ ఎక్కువ కొండలు కలిగిన ప్రాంతం కావడంతో ఈ ప్రాంతానికి సోమల అన్న పేరు వచ్చిందని పూర్వీకులు చెప్పినట్టు నేటి తరం వారు కూడా అనుకుంటూ ఉంటారు. అలా మండలంలో అధిక శాతం అటవీ ప్రాంతాలే కలిగి ఉన్నాయి. ప్రతి ఏడాది వేసవికాలం రావడం ఆకతాయిలు అడవులకు అగ్గిపెట్టడంతో అడవులు వృక్ష సంపద పశు పత్యాధులు జంతు జాలాలు పూర్తిగా అగ్నికి ఆహుతాయి రాళ్లు రప్పలు తేలుతున్నాయి. ముఖ్యంగా పెద్ద ఉప్పరపల్లి , ఆవులపల్లి, అన్నెమ్మగారిపల్లి ప్రాంతాలలో అధిక శాతం అటవీ భూములు ఉన్నాయి. అటవీశాఖ అధికారులు కూడా ఈ ప్రాంతంలో తిరుగుతూ అటవీ సంపదను కాపాడేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. ఆకతాయిలు జులాయిలు వేసవికాలం రాగానే అడవులకు నిప్పు పెట్టడం అవి భగభగ అగ్ని కీళ్లతో మండుతూ ఉండడంతో పైశాచిక ఆనందాన్ని పొందుతూ అడవులలో మూగ ప్రాణులు విలువైన వృక్ష సంపద కాలిపోతున్న తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. బోనమంద వద్ద వందల ఎకరాలలో వెదురు పొదలు విస్తరించి ఉన్నాయి. ఈ ప్రాంతంలో సోమవారం సాయంత్రం ఆకతాయిలు బోధకు నిప్పు పెట్టడంతో దావానలంలా అల్లుకుపోయి అటవీ ప్రాంతంలోని వెదురు పొదలు పూర్తిగా దగ్ధం అవుతున్నాయి. గతంలో ప్రభుత్వం అటవీ సంపదను కాపాడుకోవడం మన హక్కుని కళారూపాల ద్వారా అటవీ అధికారుల ద్వారా ప్రజలకు చైతన్యపరిచే కళారూపాలతో తెలిపేవారు. అలాంటివేవీ లేకపోవడం అటవీశాఖ అధికారులు కూడా ప్రజలకు అవగాహన కల్పించకపోవడం కారణంగా మండలంలో ఇప్పటికే అధిక శాతం అడవులు కార్చిచ్చుకు కాలి బూడిద అయ్యాయి. ఇకనైనా అటవీ అధికారులు ప్రజలను చైతన్యపరిచి అటవీ ప్రాంత సరిహద్దులలో తిరుగుతూ ఆకతాయలు జులాయిలు ఎవరైనా అడవులకు నిప్పు పెడతారా అని గమనిస్తూ నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు.

విభజన హామీల అమలు కాంగ్రెస్‌కే సాధ్యం

- ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే టిక్కీరాయల్

ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి టిక్కీ రాయల్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: విభజన హామీల అమలు కాంగ్రెస్‌కే సాధ్యమని చిత్తూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కీరాయల్ అన్నారు. మంగళవారం నగరంలోని మిట్టూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్, ఉదయ్ కుమార్, మధు కుమార్, సుమంత్, ఇజాక్ బాబు, సురేష్, ఇక్బాల్ భాష, షణ్ముగం, ప్రవీణ్, సుబ్బయ్య, చక్రం చందన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిక్కీ రాయల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే రాజధాని నిర్మాణం జరుగుతుంద న్నారు. పోలవరం నిర్మాణం పూర్తవుతుందన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ ఆపి ప్రభు త్వమే నడుపుతుందన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, కడప స్టీల్ ప్లాంట్, దుగ్గరాజుపట్నం ఓడరేవు వెనుకబడిన రాయలసీమ జిల్లాలకి ప్రత్యేకమైన ప్యాకేజి ఇంకా విభజన హామీలంతా కూడా ఏపీకి రావాలంటే ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే చిత్తూరు అభివద్ధికి కట్టుబడి ఉంటానని టిక్కీరాయల్ ప్రజలకు మాట ఇచ్చారు.

పోలీస్ మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

- జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: విధి నిర్వహణలో మృతి చెందిన పోలీస్ కుంటుంబాలను ఆదుకుంటామని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు. మంగళవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో హోంగార్డ్స్ యూనిట్ విధులు నిర్వహిస్తూ అనారోగ్యం కారణంగా మరణించిన పట్టాబి సతీమణి గీతకు ఎస్పీ కాంట్రిబ్యూషన్ ఫండ్ నుంచి రూ.4లక్షల చెక్కును అందించారు. నవీన్‌కుమార్, కాణిపాకం స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదానికి గురై నారాయణాద్రి హాస్పిటల్‌లో చికిత్స పొంది ప్రస్తుతం బెడ్‌రెస్ట్‌లో ఉంటున్న ఇతనికి రూ.50వేలు చెక్కును అందించారు.

ఆర్థిక సాయం అందిస్తున్న జిల్లా ఎస్పీ

ఆ ఏపీఎం రూటే సపరేట్

ఆయన చెప్పిన గ్రూప్‌కే లోన్లు

ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల్లో గోల్‌మాల్

ప్రజాశక్తి- తొట్టంబేడు

మండలంలో ఏపీఎంగా పనిచేస్తున్న ఆ అధికారి రూటే సపరేట్. ఆయన చెప్పిందే వినాలి. ఆయన ఏ సంఘానికి లోన్లు ఇవ్వాలంటే వారికే ఇవ్వాలి. లేదంటే ఊరుకోరట... ఆయనకు నచ్చకపోతే ఏ గ్రూప్ నైనా నెలలు తరబడి తిప్పిస్తారట. సీసీల నుంచి.. సంఘమిత్రల దాకా ఆయన కనుసన్నుల్లో పనిచేయాల్సిందే.. ప్రతి లోన్ లోనూ ఆయనకు వాటా ఇవ్వాల్సిందే... ఆయనకు తెలియకుండా ఏ ఒక్క గ్రూపూ బ్యాంకుకు వెళ్లే పరిస్థితి లేదు. ఆయనతో చనువుగా ఉన్న వాళ్లకే శ్రీనిధి, ఎస్సీ సబ్ ప్లాన్, ఉన్నతి లోన్లు. లేదంటే ఒక్క లోను కూడా పెట్టడట.. ప్రతి లోను లోనూ ఆయనకు వాటా ఇవ్వాలి. లేదంటే సంతకం పెట్టడట. ఆయనకు సహకరించిన అధికారులు కార్యాలయానికి రాకపోయినా విధుల్లో ఉన్నట్లే. ఈ కార్యాలయానికి సిసిలు, సంఘమిత్రలు ఎపుడు వస్తారో, ఎపుడు వెళతారో తెలియని పరిస్థితి. ఓ సంఘమిత్ర ఆయన తప్పులను ప్రశ్నించినందుకు పకడ్బందీగా తొలగించాలని చూశాడు. అయితే ఆ సంఘమిత్ర ఓ ప్రధాన పార్టీకి అనుసంధాన యూనియన్ లీడర్‌గా ఉండడంతో ఏమీ చేయలేకపోయాడని తెలుస్తోంది. సమాచార హక్కునూ లెక్కచేయడన్న విమర్శలున్నాయి. మంగళవారం మండలంలోని పూడి గ్రామానికి చెందిన ఓ సిసి విధులకు రాలేదు. 'ప్రజాశక్తి' ఫోన్ చేసి వారిని అడగ్గా హెల్త్ బాగోలేదని, విధులకు రాలేదని సమాధానం చెప్పారు. అయితే ఎపిఎంను వివరణ కోరగా విధులకు వచ్చి, కార్యాలయ పనిమీద తిరుపతి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లినట్లు చెప్పడం గమనార్హం.

సంఘమిత్రల కనుసన్నల్లో గ్రూపులు

తొట్టంబేడు మండలంలో సంఘమిత్రలు 36 మంది ఉన్నారు .వారిలో మగవారు 5 గురు. మిగిలిన 31 మంది మహిళలే. వారిలో ఐదుగురు దళిత మహిళలు ఉన్నారు. అయితే మగవారు యూనియన్ లీడర్లుగా ఉండి మిగిలిన సంఘమిత్రలను శాసిస్తూ, ఏపిఎంకు సహకరిస్తూ ఉన్నతి నిధులను దోచేస్తున్నారు. మండలానికి వచ్చే ఉన్నతి గ్రాంట్‌ను వాళ్లకు అనుకూలమైన గ్రూపులకు ఇచ్చి, ఆ లీడర్ల ద్వారా లబ్ధిదారులను సేకరించి, ఉన్నతి నిధులు వాళ్ళకి ఇచ్చి వాళ్ళ దగ్గర నుంచి నగదును తీసుకొని సంఘమిత్ర నుంచి సిసి ,ఏపీఎంలు అందుకొని వడ్డీలకు మార్చుకుంటున్నారని తెలుస్తోంది. డ్వాక్రా మహిళలు ప్రశ్నిస్తే వారిని బెదిరిస్తున్నారని సమాచారం. సంఘమిత్రలే బ్యాంకు మిత్రలుగా పనిచేస్తూ గుట్టుచప్పుడు కాకుండా, లబ్దిదారులకు తెలియకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని తెలుస్తోంది. ఈ విషయమై ఉన్నతాధికారి ఏరియా కోఆర్డినేటర్‌ను వివరణ కోరగా ఎపిఎం పనితీరుపై విచారణ జరిపి, ఆ కార్యాలయాన్ని గాడిలో పెడతానని చెప్పారు.

మీ సేవలు అభినందనీయం

- ఎస్పీ మణికంఠ చందోలు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:

ఈ నెల పదవీ విరమణ పొందిన వడివేలు, జ్ఞాన ప్రకాష్, రమేష్, రామచంద్ర పోలీసు అధికారులకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దాదాపు 42 సంవత్సరాల పాటు అంకిత భావంతో అందించిన సేవలను పోలీసుశాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసు డిపార్టుమెంటులో పనిచేయడం సవాలుతో కూడుకొన్నదని, కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధతతో విధులు నిర్వర్తించినందుకు పోలీసుశాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. విధుల్లో చేరిన నాటి కాలంలో అప్పటి పరిస్థితులను తట్టుకుని కుటుంబానికి దూరంగా ఉంటూ విధులు నిర్వర్తించడం మామూలు విషయం కాదన్నారు. పదవీ విరమణ తరువాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని, కుటుంబ సభ్యులతో ఈ ప్రయాణం సుఖ సంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమానికి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, సన్నిహితులుతో పాటు అడిషనల్ ఎస్పి అడ్మిన్ ఎస్.ఆరిఫుల్లా, చిత్తూరు పట్టణ డిఎస్పీ రాజగోపాల్ రెడ్డి, మహబూబ్‌బాషా, ఆర్.ఐ.అడ్మిన్ నీలకంటేశ్వర రెడ్డి, భాస్కర్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికార్లను సన్మానిస్తున్న ఎస్పీ

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో

O.S.NO. 115 OF 2023

Andhra Pragathi Grameena Bank, Podalakuru Branch (Rep.by its Branch Manager). ...వాది

Vs.

1. Konduru Radha Krishnaiah & another ...ప్రతివాదులు

To

Konduru Radha Krishnaiah **(D.1)** S/o Penchala Naidu, R/o C/o Prabha Medicals, Main Road, Podalakuru Village & Mandal, S.P.S.Nellore Dist.

దావా నోటీసు

పై నెంబరు దావాలో పరిహారం లోను రికవరీ నిమిత్తం వాది మీమీద దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తము తే.25-06-2024దికి వాయిదా వేసి వున్నారు.. కావున వాయిదా రోజు ఉదయము 10.30 గంటలకు మీరు స్వతహాగాగాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరుద్వారాగాని పై కోర్టులో హాజరై అక్షేపణలు వున్నా యెడల తెలుపుకోవచ్చును. లేనియెడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.

చిల్లకూరు రఘునాథరెడ్డి

వాది తరపు న్యాయవాది

"మే" డే శుభాకాంక్షలు

కార్మిక సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు మేడే శుభాకాంక్షలు

కష్టేఫలి అనే నినాదంపైన

కార్మిక సోదరులకు మరియు

సోదరీమణులకు అంతర్జాతీయ

కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

పి.యం.శేఖర్ యాదవ్

కె.వి.బి.పురం మండలం

పపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

కార్మికులకు, కర్షకులకు, మిత్రులకు,

శ్రేయోభిలాషులకు,

ప్రపంచ కార్మిక దినోత్సవ

శుభాకాంక్షలు

మణి రాయల్

శెట్టిపల్లి, తిరుపతి

పపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

కార్మికులకు, కర్షకులకు, మిత్రులకు,

శ్రేయోభిలాషులకు, మరియు బిల్డింగ్ వర్కర్లకు

ప్రపంచ కార్మిక దినోత్సవ

శుభాకాంక్షలు

మాకాల జీవన్ రావు

మేస్త్రీ భవన నిర్మాణం

శ్రీకాళహస్తి

1 ST MAY
మే డే శుభాకాంక్షలు
సూర్యకాంతి ప్రగతికి అవసరం కార్మికునికి భద్రత అవసరం
శ్రమయేవ జయతే అని నిరంతరం
శ్రమిస్తూ అంతులేని సంపద సృష్టికి కారకులవుతున్న
కార్మిక సోదరసోదరీమణులందరికీ
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి శ్రేయోభిలాషి

"మే" డే శుభాకాంక్షలు
'శ్రమయేవ జయతే' అని నిరంతరం
శ్రమిస్తూ అంతులేని సంపదసృష్టికి
కారకులవుతూ...నేడు ఐటుక బట్టీ
కార్మికులందరికీ
ప్రపంచ కార్మిక
దినోత్సవ శుభాకాంక్షలు
పెత్తారి లక్ష్మణరెడ్డి
పెత్తారి బ్రహ్మానందరెడ్డి
పి.బి.ఆర్. బ్రిక్స్
సెల్: 9441062705, 9490272023

మే డే శుభాకాంక్షలు
UTF
గూడూరు పట్టణ ప్రజలకు, మిత్రులకు, ఉపాధ్యాయ,
ఉపాధ్యాయినిలకు, కార్మిక కర్షకులకు
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
యు.టి.ఎఫ్. ప్రాంతీయ కార్యాలయం,
గూడూరు టౌన్, గూడూరు రూరల్, చిల్లకూరు,
తిరుపతి జిల్లా

ప్రపంచ కార్మికుల దినోత్సవ
శుభాకాంక్షలు
'శ్రమయేవ జయతే' అని నిరంతరం
శ్రమిస్తూ అంతులేని సంపదసృష్టికి
కారకులవుతూ...
కార్మికులందరికీ
మే డే
శుభాకాంక్షలు
పెద్దనిరి దొరబాబు
ఎల్.జి.ఆర్. బ్రిక్స్, కసపల్లె రోడ్డు,
శ్రీకాళహస్తి.

ప్రపంచ కార్మికుల దినోత్సవ
శుభాకాంక్షలు
వెంకటగిరి ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
మేడే శుభాకాంక్షలు
సూర్యకాంతి ప్రగతికి అవసరం-కార్మికునికి భద్రత అవసరం.
'శ్రమయేవ జయతే' అని నిరంతరం శ్రమిస్తూ అంతులేని సంపదసృష్టికి కారకులవుతూ...
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
జి.గోపి నాయుడు
ఎక్స్ కౌన్సిలర్, 8వ వార్డు,
వెంకటగిరి మున్సిపాలిటీ

May Day
ప్రపంచ కార్మిక దినోత్సవ
శుభాకాంక్షలు
నేడు కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్న కార్మిక సోదర
సోదరీమణులందరికీ ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
రవి, ప్రొప్రైటర్
పి.ఆర్.వి. బ్రిక్స్
ఫోన్: 9848868505
బైపాస్ రోడ్డు, శ్రీకాళహస్తి.

ప్రపంచ కార్మికుల దినోత్సవ
శుభాకాంక్షలు
సూర్యకాంతి ప్రగతికి అవసరం-కార్మికునికి భద్రత అవసరం.
'శ్రమయేవ జయతే' అని నిరంతరం
శ్రమిస్తూ అంతులేని సంపదసృష్టికి కారకులవుతూ...
నేడు ఇటుక బట్టీ కార్మికులందరికీ
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
ఎ. వెంకటేశ్వర్లు
ఇ.బి.వి.వి. బ్రిక్స్, నాయుడు పేట రోడ్
శ్రీకాళహస్తి, సెల్: 9848861859

1 ST MAY
మేడే
శుభాకాంక్షలు
RAVI
సూర్యకాంతి ప్రగతికి అవసరం కార్మికునికి భద్రత అవసరం
శ్రమయేవ జయతే అని నిరంతరం
శ్రమిస్తూ అంతులేని సంపద సృష్టికి కారకులవుతున్న
కార్మిక సోదరసోదరీమణులందరికీ
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని, పలమనేరు

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
శ్రమయేవ జయతే అని నిరంతరం
శ్రమిస్తూ కార్మిక సోదరులందరికీ
పేరుపేరునా కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
వెంకటాచలం, ప్రొప్రైటర్
ఎస్.బి.ఐ. బ్రిక్స్
సెల్: 9989008605
హేమంత్
నిషాంత్
ఎస్.బి.ఐ. బ్రిక్స్
కాగితాలపురం దగ్గర, బైపాస్ రోడ్, శ్రీకాళహస్తి, సెల్: 9989008605

ప్రపంచ కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు
ఎల్లప్పుడు వాడండి
త్రీకిళావర్ బీడీలు
P.V.RAMACHANDRA RAO BEEDI BUSINESS Jayaram Rao Street, SRIKALAHASTI - 517 644. ☎ 08578 - 222233

అంగన్వాడీ ఉద్యమం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
బుధవారం 1 మే
2024

- మేడే స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధం కావాలి
- యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు పిలుపు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం 42 రోజులు చేసిన సమ్మెలో భాగంగా చిత్తూరు జిల్లాలో కూడా విరోచితమైన పోరాటాలు చేయడం అభినందనీయమని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు వాడ గంగరాజు కార్మిక వర్గానికి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమ్మె ఒక ఎత్తు అయితే చిత్తూరు జిల్లాలో ముగ్గురు బలమైన మంత్రులుంటూ అంగన్వాడీల సమ్మెను రకరకాల పద్ధతుల్లో అనచడానికి ప్రయత్నాలు చేసిన వాటిని అధిగమించి అంగన్వాడీలు సమ్మెలో పాల్గొనడం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ సమ్మె సందర్భంగా పలు రకాల ఆందోళన కార్యక్రమాలకు యూనియన్ పిలుపునివ్వగా ఆ పోరాటాలను అంగన్వాడీలు అదరక బెదరక దిగ్విజయంగా విజయవంతం చేశారు. కుప్పం ప్రాజెక్టులో రాజకీయ కక్షతో ఇద్దరు కార్యకర్తలను టెర్మినేషన్ చేసి ఇదే పద్ధతి జిల్లా వ్యాప్తంగా అందర్నీ టెర్మినేషన్ చేస్తామని చెప్పి బెదిరించినప్పటికీ కుపంలో జిల్లాలోని 100 శాతంసమ్మె కొనసాగించి ఆదర్శవంతంగా నిలిచారు. మంత్రులు నియోజకవర్గంలో అంగన్వాడీలను రకరకాల పద్ధతుల్లో బెదిరింపులకు పాల్పడిన తమ సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేసి తీరుతామని తెగేసి చెప్పారు. మహిళలుగా ఉంటూ మహిళా సత్తా ఏంటో చూపించిన పరిస్థితి అంగన్వాడీలది. కలెక్టరేట్ వద్ద 24 గంటలు రాత్రింబగళ్లు చేసిన దీక్షలు అమోఘం. రాత్రుల్లో కూడా వందలాది మంది మహిళలు అక్కడే ఉండి పోరాటం చేయడం జిల్లాలో ఉన్న ఉద్యోగ కార్మికులను ప్రభావితం చేసిన పరిస్థితి జిల్లాలో నెలకొంది. మూడు రోజులు పాటు భారీ వర్షాలు కురిసినప్పటికీ వర్షంలో తడుస్తూనే దీక్షలు చేయడం మహిళా కార్మికుల చేసిన పోరాటం విరోచితం.

చిత్తూరు కలెక్టరేట్ ముట్టడి (ఫైల్ ఫోటో)

కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా జిల్లాలో ఎక్కడిక్కడ అంగన్వాడీలను రానీయకుండా కట్టడం చేసినప్పటికీ అధికారుల ఎత్తులను చిత్తు చేస్తూ ముందు రోజే చిత్తూరుకు చేరుకోవడం అంగన్వాడీల సత్తా ఏంటో చూపించారు. పోరాటం చేస్తే ఇలా చేయాలి అని అంగన్వాడీలు చేసి చూపించారు. కలెక్టరేట్ ముట్టడికి పోలీసులు ఎన్ని రకాలుగా అడ్డుకున్నప్పటికీ గేట్లు తోసుకొని కలెక్టరేట్లో చొరబడిన చరిత్ర అంగన్వాడీలది. ఈ పోరాటంలో వందలాది మంది గాయపడినప్పటికీ ఏమాత్రం లెక్కచేయకుండా లోపలికి చొరపడ్డారు. ప్రభుత్వం అధికారులు అంగన్వాడీల నోటీసులు ఇస్తాం టెర్మినేషన్ చేస్తాం అని బెదిరించినా చివరికి 1100 మంది టెర్మినేషన్ చేసిన వెనక్కి తగ్గకుండా చలో విజయవాడ కార్యక్రమానికి 1000 మంది హాజరై పోరాట పటిమను చాటారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఎన్నో రకాలుగా నిర్బంధాలు గురిచేయడంతో అంగన్వాడీలు వాటిని అధిగమించిన పరిస్థితి ఉంది. ఇంత విరుద్ధతమైన పోరాటం చేసినప్పటికీ ప్రభుత్వం అధికారులు మళ్ళీ రకరకాల పద్ధతుల్లో అంగన్వాడీలపై ఒత్తిడి తీసుకువస్తూ అమసులు పరిష్కారం చేయకుండా ఇబ్బందులు కురిచేస్తున్నారు ఎఫ్ఆర్ ఎస్ చేయాలని తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారు. వీటిని అన్నిటిని ఐక్యంగా ఎదుర్కోవడమే మార్గమని అంగన్వాడీలు మరో పోరాటానికి సిద్ధమవుతున్నారు.

ఎస్మా చట్టం ప్రయోగం

ఎస్మా అనేది భారత పార్లమెంట్ చట్టం అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా కేంద్రం లేదా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సందర్భాల్లో అమలు చేయడానికి రూపొందించుకున్న చట్టం. ఇది పేరుకు ఏం చెప్పినా సమ్మెలను కార్మిక ఉద్యమాలను అంది వేయడానికి పాలకులు తయారు చేసుకున్న అస్త్రం ఇది. 1968లో రూపొందించిన ఈ చట్టం 1971, 1981, 1985, 1990, 2013లలో పలు మార్పులు చేయబడిందిజ ఈ చట్టప్రకారం నిర్దేశించిన రంగం లేదా ప్రాంతంలో కనీసం ఆరు నెలలపాటు సభ్యులు చేయడానికి వీలు ఉండదు ఒకవేళ సమ్మె చేస్తే వారెంట్ లేకుండానే అరెస్టు చేయవచ్చు, సమ్మెలో పాల్గొంటున్న వారితో పాటు వారిని ప్రోత్సహిస్తున్న వారిని పేరుతో ఎవరినైనా నిర్బంధించవచ్చు. తనకు దేశంలో ఎదురులేదని భావించిన ఇందిరా గాంధీ సర్కార్ 1971 చట్టాన్ని ఉపయోగించి 16 సంస్థల్లో కార్మికుల సమ్మెను నిషేధించింది రైల్వే కార్మికులపై ఎస్మా నాసా చట్టాలను ప్రయోగించి వారి సమ్మెను అణచివేయాలని చూసింది. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు పెరగడంతో దేశం మొత్తం ఎమర్జెన్సీని విధించింది, నియంతగా వ్యవహరించింది, ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆమె పార్టీనే కాదు ఆమె కూడా ఓటమి చూడాల్సి వచ్చింది. ఆనాడు పోరాడిన కార్మికులు కోల్పోయిన హక్కులను ఉద్యోగాలను తిరిగి సాధించుకొని చరిత్రలు నిలిచిపోయారు. మన రాష్ట్రంలో కూడా విద్యుత్, ఆర్టీసీ కార్మికుల సమ్మె చేసిన సమయంలో నాటి ప్రభుత్వం ఈ ఎస్మాని ప్రయోగించి పోలీసులు ద్వారా సమ్మె శిబిరాలను తొలగించింది. ప్రదర్శనలు నిషేధించింది. చివరకు కార్మికు ఉద్యమానికి తలంచి చర్చలు జరిపే ఆయా రంగాల కార్మికుల డిమాండ్లను పరిష్కారం వచ్చింది. మన జీవితకాలంలో కేంద్రంలో నరేంద్ర మోడీ చారిత్రాత్మకమైన రైతాంగ ఉద్యమాన్ని ఎంతగా అణిచి పెట్టాలని చూసారో ఎన్ని రకాలుగా దుష్ప్రచారం చేశారో చూశాం. చివరకు జరిగింది ఏమిటి? దేశ ప్రజలకు ఆ ప్రధానే క్షమాపణ చెప్పుకోవాల్సిన వచ్చింది. అదే ఉద్యమాల బలం... దాన్ని గుర్తించిన నిరాకరిస్తే ఆ పాలకులు గతే ఈ ప్రభుత్వానికి పడుతుంది. ఉడత ఊపులతో తాటాకు చప్పులతో కార్మిక వర్గాన్ని భయపెట్టి లొంగ తీసుకోవాలని పాలకుల దుర్భిది. పాలకులు ఎవరైనా వారి బుద్ధి కార్మిక కష్టజీవులు అణిచివేయడమే అందుకు వైసీపీ మినహాయింపు కాదని రుజువైంది.

నేడు అంగన్వాడీలు ఎవరైనా ఈచట్టానికి గురికావాల్సి వస్తుంది. అందుకే ఎస్మా చట్ట ప్రయోగానికి వ్యతిరేకంగా తమ డిమాండ్ల సాధనకు పోరాడుతున్న పోరాడిన అంగన్వాడీ, మున్సిపల్, ఎస్ఎస్సి కార్మికులు చరిత్రలో నిలిచిపోతారు. ఈ పోరాటాలన్నీ కూడా కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో నిరంతరం కొనసాగుతున్నాయి. పాలకులు కూడా నిరంతరం కార్మిక చట్టాలపై కార్మికులపై దాడులు చేస్తూనే ఉన్నారు. కార్మిక చట్టాలు రద్దు చేస్తున్నారు, మరోసారి మే డే స్ఫూర్తితో అంగన్వాడీ పోరాటస్ఫూర్తితో జిల్లాలో కూడా కార్మికవర్గం మరో పోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు పిలుపునిస్తున్నది.

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
నిరంతరం సమాజాభివృద్ధికి తమ శ్రమశక్తిని
అందిస్తూ పురోగమిస్తున్న కార్మిక సోదరులకు
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
G.R. POLYMERS PVT.LTD.
III Main Road Extn, Industrial Estate, Renigunta Road,
TIRUPATI - 517 506, Cell: 96035 42999
NARASIMHA REDDY A.V. Cell: 9912477744

ప్రపంచ కార్మిక దినోత్సవ
శుభాకాంక్షలు
నిరంతర సమాజాభివృద్ధికి తమ శ్రమశక్తిని అందిస్తూ పురోగమిస్తున్న
కార్మిక సోదర సోదరీమణులకు
ప్రపంచ కార్మిక దినోత్సవము శుభాకాంక్షలు
కర్నాటి సుమన్

ప్రపంచ కార్మికుల దినోత్సవ
శుభాకాంక్షలు
సూర్యకాంతి ప్రగతికి అవసరం-కార్మికునికి భద్రత అవసరం.
'శ్రమయేవ జయతే' అని నిరంతరం శ్రమిస్తూ
అంతులేని సంపదసృష్టికి కారకులవుతూ...
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
యం.బుజ్జి
ఓ.హెచ్.స్వజిని
మమత
అంగన్‌వాడి వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్
చిత్తూరు ప్రాజెక్ట్

1 ST MAY
మేడే
శుభాకాంక్షలు
సూర్యకాంతి ప్రగతికి అవసరం కార్మికునికి భద్రత అవసరం
శ్రమయేవ జయతే అని నిరంతరం
శ్రమిస్తూ అంతులేని సంపద సృష్టికి కారకులవుతున్న
కార్మిక సోదరసోదరీమణులందరికీ
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని

ప్రపంచ కార్మిక దినోత్సవ
శుభాకాంక్షలు
1 MAY
సామ్రాజ్యవాద నిరంకుశ ధోరణి నుండి విముక్తి కలిగించిన దినం "మే" డే
మన రాష్ట్రంలో ఉన్న కార్మిక సోదరులకు మే డే శుభాకాంక్షలతో...
కష్టఫలి అనే నినాదం పైన కార్మిక సోదరులకు మరియు సోదరీమణులకు
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలతో
SIBAR Auto Parts Pvt., Limited Company
Industrial Estate, Renigunta.

మే డే శుభాకాంక్షలు
నిరంతరం సమాజాభివృద్ధికి
తమ శ్రమశక్తిని అందిస్తూ పురోగమిస్తున్న
కార్మిక సోదరులకు
ప్రపంచ కార్మిక
దినోత్సవ శుభాకాంక్షలు
బాలాజీ ఆక్వా మినరల్ వాటర్
సత్యనారాయణపురం, జీవకోన, తిరుపతి.

మే డే శుభాకాంక్షలు
INTERNATIONAL LABOUR DAY 1 MAY
కార్మిక సోదరులకు, వారి కుటుంబ
సభ్యులకు మేడే శుభాకాంక్షలు
కష్టేఫలి అనే నినాదంపైన పనిచేసే
కార్మిక సోదరులకు మరియు
సోదరీమణులకు అంతర్జాతీయ
కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
గిరి ఆక్వా మినరల్ వాటర్
రాజీవ్ నగర్, జీవకోన, తిరుపతి

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ
శుభాకాంక్షలు
కార్మికులకు, కర్షకులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ
శుభాకాంక్షలు
రంగనాథ్
శ్రీకాళహస్తి

ఎన్నికల విధి నిర్వహణ గొప్ప అవకాశం

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: ప్రజాస్వామ్య ఎన్నికల విధుల్లో పాల్గొనడం ఎంతో గొప్ప అవకాశమని, నిష్పాక్షిక పారదర్శక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు ఎలాంటి హింసాత్మక, రీ పోల్ ఘటనలకు తావివ్వకుండా ఎన్నికల మార్గదర్శకాల మేరకు అందరూ కలిసి కట్టుగా కషి చేయాలని రాష్ట్ర ప్రత్యేక సాధారణ ఎన్నికల పరిశీలకులు రాంమోహన్ మిశ్రా పేర్కొన్నారు. మంగళవారం 23-తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్, అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు కే. జ్యోతి, కైలాస్ వాంఖడే, పోలీస్ అబ్జర్వర్ అరవింద్ సాల్వే లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రత్యేక సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల విధులలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ భారత ఎన్నికల కమిషన్ నియంత్రణలో ఉన్నామని గుర్తెరిగి ఎవరి బాధ్యత వారు 100శాతం నిబద్ధతతో పనిచేసి, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును పోలింగ్ రోజున మే 13న తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో క్షేత్రస్థాయి నుండి ఎప్పటికప్పుడు సమాచారం అందేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. అక్రమ మద్యం, నగదు, డ్రగ్స్ తదితరాలు రవాణా, పంపిణీ జరగకుండా చెక్ పోస్టుల వద్ద తనిఖీలు, వివిధ తనిఖీ బందాలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే అట్టి వారిపై గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో 18,12,980 మంది ఓటర్లు ఉన్నారని, అందులో మహిళలు 9,29,466 మంది కాగా,

పురుషులు 8,83,330 మంది ఉన్నారని, ట్రాన్స్ జెండర్ 184 మంది, పీడబ్ల్యూడి ఓటర్లు 24,596 మంది ఉన్నారని, సర్వీస్ ఓటర్లు 862 మంది, మొదటిసారి ఓటు హక్కు కలిగిన వారు (18-19 సం.), 85 సం. లపైబడిన వారు 7924 మంది ఉన్నారని వివరించారు. ఇప్పటి వరకు డిజీసి నుండి 44 కేసులకు గాను రూ. 83.78 లక్షలు సీజ్ చేసిన మొత్తం నుండి 43 కేసులను పరిష్కరించి రూ. 82.89 లక్షలను సంబంధిత వ్యక్తులకు సదరు సీజ్ చేసిన మొత్తాన్ని అందించామన్నారు. ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటి వరకు ధన రూపేణా రూ.1.52 కోట్లు, మద్యం విలువ రూ. 51.97 లక్షలు అనీ, ఫ్రీబిలు, విలువైన లోహాలు వంటివి అన్నీ కలిపి వెరసి మొత్తం 19.65 కోట్ల విలువైన వాటిని సీజ్ చేశామన్నారు. ఈ సమావేశంలో జెసి ధ్యాన చంద్ర హెచ్ఎం, మున్సిపల్ కమిషనర్ అదితి సింగ్, డిఆర్ఓ పెంచల కిషోర్, అదనపు ఎస్పీ వెంకట్రావు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల కష్టాలు తీరాలంటే కాంగ్రెస్ రావాలి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు సంక్షేమ పథకాల ద్వారా ఎంతో మేలు జరిగిందని, అలాంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవడం మనందరి బాధ్యత అని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు యార్లపల్లి గోపి తెలిపారు. మంగళవారం తిమ్మి నాయుడు పాలెం, కరకంబాడి, మంగళం ప్రాంతాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గోపి మాట్లాడుతూ.. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆదాని అంబానీ లకు ఊడిగం చేస్తూ సంక్షేమాన్ని దోచి పెట్టారని, అలాగే కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్కు ఓటు వేసి తిరుపతి పార్లమెంటరీ సభ్యుడైన డాక్టర్ చింతా మోహన్ ను ఎంపీగా గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి యాదవ్, మించల తేజవతి,ముని శోభ, వెంకటేష్ గౌడ్, షేక్ జావిద్, నాగరాజు, నరేష్ ,చంద్ర పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-రామకుప్పం: 18 సంవత్సరాలు నిండి, అర్హత కలిగిన పౌరులందరికీ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని ఏపిఎం లావణ్య కోరారు. మండలంలోని విజాలాపురం గ్రామంలో మంగళవారం స్వయం సహాయక సంఘాలలోని సభ్యులకు స్వీప్ నేతృత్వంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటు హక్కు ప్రతి సభ్యురాలు వినియోగించుకునేలా చూడాలని సభ్యులు ర్యాలీ చేపట్టారు.

వైసిపి నేతల ప్రచారం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని నెల్లిమంద పంచాయతీ ఎగువపల్లె గ్రామంలో మంగళవారం జెడ్పిటిసి అమాస కుసుమమోహన్, మాజీ ఏఎంసీ చైర్మన్ అమాస మోహన్, సర్పంచ్, ఎంపీటీసీ వార్డు మెంబర్లు ఇతర నాయకుల ఆధ్వర్యంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

'రాష్ట్ర భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం'

ప్రజాశక్తి-పెద్దపంజాణి: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు దొరసామి అన్నారు. మంగళవారం మండలంలోని శంకర్రాయల్ పేట, చామనేరు, నిడుగుంట, ముదురంపల్లి పంచాయతీలో మండల ప్రెసిడెంట్ దొరస్వామి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. తొమ్మిది గ్యారెంటీలను తెలియజేస్తూ ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శివశంకర్‌కి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బ్లాక్ కమిటీ అధ్యక్షుడు శంకర్‌కుమార్, నాయకులు సుబ్రహ్మణ్యం, సుబ్బు, మల్లప్ప, రెడ్డప్ప, బాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

గ్రామాల్లో వైసీపీకి ప్రజాదరణ పెరిగింది

- మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి

ప్రజాశక్తి-చిత్తూర్ డెస్క్: గ్రామాల్లో వైసిపి ప్రజాదరణ పెరిగినదని మాజీ ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. మంగళవారం బంగారుపాళ్యం మండలంలోని మొగిలి జయంతి పంచాయతీలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమం మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, జెడ్పీ మాజీ చైర్మన్ కుమార్‌రాజా మాట్లాడుతూ వైసీపీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చూసి గ్రామాల్లో వైసిపి పట్ల ఆదరణ

పెరుగుతుందని తిరిగి జగన్మోహన్‌రెడ్డిని సీఎం కావడం ఖాయమని పూతలపట్టులో సునీల్‌కుమార్ ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారని తిరిగి సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందిస్తామన్నారు. అనంతరం ప్రతి గడపగడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచార కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు దత్తురెడ్డి, సర్పంచ్ మనోహర్, చంద్రశేఖర్, మాజీ సర్పంచులు శరత్‌రెడ్డి, దొరస్వామి, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలన

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరపాలక పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు శంకర ప్రసాద్ శర్మ పరిశీలించారు. మంగళవారం చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో కట్టమంచి నగరపాలక ప్రాథమిక పాఠశాల, శర్మన్ బాలికల పాఠశాల, పీసీఆర్ జూనియర్ కళాశాలల్లోని 18, 19, 20, 66, 67, 68, 69, 50, 26, 45, 47 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో చేపట్టిన కనీస మౌలిక సదుపాయాల ఏర్పాట్లును తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల వారిగా చేపట్టిన ఏర్పాట్లను, రూట్ మ్యాప్‌లను, పోలింగ్ కేంద్రాల లేఅవుట్ ప్లాన్లను ఏఆర్వో, కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాల ఏర్పాట్లు బాగున్నాయని వ్యయ పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఈ గోమతి, ఎంహెచ్వో డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే టీడీపీ లక్ష్యం: ప్రతిమ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రజల సంక్షేమమే టీడీపీ లక్ష్యమని మాజీ మేయర్ కటారి హేమలత, గురజాల ప్రతిమలు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 33, 34, 49డివిజన్ల పరిధిలోని గంగనపల్లి, కమ్మయ్యనాయుడు కాలని, సంతపేటలలో ప్రజాగళం ఇంటింటా ఎన్నికల ప్రచారంలో ఉమ్మడి పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నేడు అడవిపల్లి రిజర్వాయర్‌కు గురజాల

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నీటి భద్రతే నా లక్ష్యం - చిత్తూరు ప్రజలు దాహార్తిని తీర్చడం నా బాధ్యత అను నినాదంతో.. గురజాల జగన్‌మోహన్ బుధవారం అడవిపల్లి రిజర్వాయర్ సందర్శించనున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురజాల జగన్మోహన్‌తో పాటు బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు సందర్శించనున్నట్లు పేర్కొన్నారు.

అనాధ శవానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి-చిత్తూర్ డస్క్: ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో అనాధ శవానికి అంత్యక్రియలు జరిపినట్టు ముస్లిం జేఏసీ అధ్యక్షులు ఫిరోజ్ అహ్మద్ తెలిపారు. గత రెండు రోజులకు మునుపు రోడ్డు ప్రమాదంలో వాహనం ఢీకొని మృతి చెందిన గుర్తు తెలియని మహిళకు మంగళవారం బంగారుపాళ్యం మండలం తగ్గువారిపల్లి స్మశాన వాటికలో ముస్లిం జేఏసీ సభ్యులు పోలీస్‌శాఖ కలిసి సంప్రదాయంగా అంత్యక్రియలు నిర్వచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లప్ప ముస్లిం జేఏసీ సభ్యులు షంషేర్, సేటు, ఫిరోజ్, మాలిక్, శరత్, రాజేష్ పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: నగరి మున్సిపాలిటీ 25వ వార్డ్‌కు చెందిన వైసీపీ నాయకుడు కుమార్, 4వ వార్డ్‌కు చెందిన వైసీపీ నాయకులు శీనా, శోభన్ బాబులు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు వేసిన భాను వారిని సాధారంగా టిడిపిలోకి ఆహ్వానించారు.

ఎస్సీ సబ్ ప్లాన్ పథకాలను రద్దు చేసిన దుర్మార్గుడు జగన్

- కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: గ్రామాల అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం గుడిపాల మండలంలోని మోగరాలపల్లి, చీరాపల్లి గ్రామపంచాయతీలో ప్రజాగళం ఇంటింటా ఎన్నికల ప్రచారంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్యే ఆర్ గాంధీలతో కలిసి పాల్గొన్నారు. గ్రామాల్లో పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు అందించే సబ్‌ప్లాన్ నిధులు, జీవనోపాదులను పెంపొందించే పథకాలను జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక అన్నింటిని ఆపేసి దళితుల అభివృద్ధిని అడ్డుకున్నారని మండిపడ్డారు. చంద్రబాబు సీఎం అయ్యాక దళితులకు అందించే అన్ని పథకాలను పునరుద్ధరించి దళితుల సంక్షేమానికి పెద్దపీట వేస్తారని, ప్రజలందరూ మే 13న జరిగే ఎన్నికల్లో ఉమ్మడి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓట్లేసి అఖండ విజయంతో గెలిపించాలని కోరారు. పేయనపల్లి వారపు సంతలో రైతులు, వ్యాపారులతో మాటమంతి చేశారు. వ్యవసాయానికి పెద్దపీట వేసేందుకే అన్నదాతలకు ప్రతి ఏటా రూ.20వేలు రైతు

భరోసాను అందిస్తారని తెలిపారు. మహిళలకు సూపర్‌సిక్స్ ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, బస్సులో ఉచిత ప్రయాణం, ఆడబిడ్డ నిధి కింద నెలకి రూ.1500 అందిస్తారని తెలిపారు. నిరుద్యోగ భృతితో పాటు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలను కల్పించడానికి కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలాజీ నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, పీటర్, నాగరాజు యాదవ్, హేమాద్రి నాయుడు, అనిల్ కుమార్ చౌదరి, అరుణ్‌కుమార్, హరిబాబునాయుడు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే నగరి-గాలేరు పూర్తి చేస్తాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి హామీ

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే నగరి-గాలేరు పూర్తి చేస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్‌రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నగిరి నియోజవర్గం, నగరి మండలంలో మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ కుమార్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో ఇండియా ఫోరం ఉమ్మడి అభ్యర్థి రాకేష్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పథకాలు వివరిస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే నగరి-గాలేరు పూర్తి చేస్తామని, ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేస్తామన్నారు. అందుకే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీని భారీ మెజార్టీ గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్.బాబు, డీసీసీ జనరల్ సెక్రెటరీలు ఢిల్లీ, దేశయ్య, చిరంజీవిరెడ్డి, ఎస్సీ నాయకులు రత్నం, నాయకులు లోహితరాజు, రజనీదేశప్ప, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహాకవి శ్రీశ్రీకి ఘన నివాళి

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని సాయినగర్ కళా మందిర్‌లో మంగళవారం తెలుగు సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసీనాధం నాయుడు ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీకి ఘన నివాళులర్పించి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన రచించిన పుస్తకాలను ఆయన సమాజానికి అందించిన రచనలు గేయాలు మొదలు వాటిని గుర్తు చేశారు. ప్రజా సమస్యలు కష్టజీవుల వేటలు రచనలు ద్వారా వెలిగితే చాటి పరిష్కారాలు చూపడానికి నేటి కవులు రచయితలు శ్రీశ్రీని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఇవే కాక ప్రణయ గీతాలు విప్లవ గీతాలు దేశభక్తి గీతాలు సమేతం రచించారని ఆయన అన్నారు. కార్యక్రమంలో రచయితలు మాధవరెడ్డి జొన్నవిత్తుల, శ్రీ రామమూర్తి సంస్థ కార్యదర్శి పుష్ప, చంద్రశేఖర్‌ల పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: కార్వేటినగరంలో స్థానిక పాత బస్‌స్టేషన్ దగ్గర చలివేంద్రాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఎండల వేడికి ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్ర ఏర్పాటు చేసినట్టు పంచాయతీ ఈవో మణి, బిల్ కలెక్టర్ హరికృష్ణ పలువురు తెలిపారు. వారి వితరణతోనే ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

'పల్లె ప్రగతే టీడీపీ అజెండా'

ప్రజాశక్తి-రామకుప్పం: పల్లె సీమల్లో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ టిడిపిని ఆదరించాలని రామకుప్పం మండల టిడిపి నేతలు కోరారు. మంగళవారం బైపరెడ్లపల్లి, ఉన్సిగానిపల్లి పంచాయతీల్లో నిర్వహించిన శంఖారావం కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ఒక్క ఛాన్స్ పేరుతో గద్దెనెక్కిన వైసిపి పెద్దలు అన్ని వర్గాల ప్రజలను వంచించారని అభివృద్ధి పనులు చేయలేదన్నారు. ఎక్కడ చూసినా టిడిపి పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప వైసిపి పాలనలో అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. మళ్ళీ గ్రామాల్లో అభివృద్ధి పనులు నిరంతరాయంగా జరగాలన్నా.. ప్రజలందరూ సంతోషంగా సుఖంగా జీవించాలన్నా వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు టిడిపికి అండగా నిలిచి కుప్పం నియోజకవర్గం నుంచి చంద్రబాబును లక్ష మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమాల్లో నాయకులు ఆనంద్ రెడ్డి, మునస్వామీ, ఆంజనేయరెడ్డి, చిన్నికృష్ణ, చలపతి, రామమూర్తి, జయ శంకర్, రమేష్, సుబ్రీ, నందారెడ్డి, విజయ్ రెడి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆశీర్వాదంతోనే జగన్ సీఎం

➢ అండగా నిలిచినా ప్రభుత్వాన్ని ఆదరించండి

➢ డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రజాశక్తి-కార్వేటినగరం: రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా సీఎం జగన్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజలు ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొల్లాగుంట పంచాయతీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కోట్లాది కుటుంబాలకు సీఎం జగన్ మేలు చేశారన్న సంగతి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారన్నారు. ఆయన చేసిన అభివృద్ధి జ్ఞాపకాన్ని ఏ కూటమి తొలగించలేదన్నారు. ఎన్నికల్లో తన కుమార్తె కృపాలక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఫ్యాను గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ లత బాలాజీ, సర్పంచ్ దివ్య, ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, నాయకులు శేఖర్రాజు, ధనంజయవర్మ, ప్రభాకర్రెడ్డి, సుగుణమ్మ పాల్గొన్నారు.

దగ్గుమళ్ల అంటే భయపడుతున్నారు..

➢ పోలీసులను ఉసిగొల్పుతున్నారు..

➢ దళిత భేరీలో అభ్యర్థులు ప్రసాదరావు, థామస్

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం, చిత్తూరు అర్బన్: తమకు వస్తున్న ప్రజాదారణను చూసి ఓర్వలేకనే.. వైసీపీ మూకలు పోలీసులను ఉసిగొల్పి.. ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. అక్రమార్గాలను అనుసరిస్తున్న వారికి ప్రజాకోర్టులో గుణపాఠం తప్పదని ఎన్‌డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ హెచ్చరించారు. మంగళవారం గంగాధర నెల్లూరు వేదికగా దళిత భేరిని నిర్వహించారు. ఈ సభకు ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, జీడి నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతకు ముందు దళిత బేరి సభకు విచ్చేసిన ఉమ్మడి అభ్యర్థులకు గంగాధర నెల్లూరు దళిత సామాజిక వర్గం ఘన స్వాగతం పలికింది. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.. నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టీఆర్ చిత్రపటానికి పుష్పాలతో ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో దగ్గుమళ్ళ ప్రసాదరావు, థామస్ మాట్లాడారు. ఇప్పటికే ఎన్డీఏ కూటమి విజయం ఖరారు అయిందని.., దీన్ని చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు పోలీసుల ద్వారా సోదాల పేరుతో తమను ఇబ్బంది పెట్టడం అప్రజాస్వామికమని దుయ్యబట్టారు. ప్రజాభిమానమున్న తమను వైసీపీ నాయకులు భయపెట్టలేరన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో వైసిపి సర్కార్ దళితులను ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ వేధింపుల కారణంగా చాలా మంది దళితులు అసువులు బాసారని తెలిపారు. తమ ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహిగా మిగిలిపోయారని విమర్శించారు. జగన్ అనుసరించిన విధానాలను చూసి ప్రజలు విసికి వేసారిపోయి ఉన్నారని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దళిత సామాజిక

వర్గం కూడా వైసీపీ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, మాయమాటలకు మోసపోకుండా తమ సంక్షేమాన్ని కోరే వారికే ఓటు వేసి గెలిపించాలని వారు అభ్యర్థించారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుంటే దళితులు అన్ని రకాల వృద్ధి చెందుతారని తెలిపారు. ఈ విషయాన్ని ఎస్సీ సోదరులంతా గుర్తించి తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విన్నవించారు. ఈ దళత భేరి సభకు హాజరైన వారిలో దళిత నేతలు గుండయ్య, సప్తగిరి ప్రసాద్, నాగరాజు, యువనేత రాధేయ్, టిడిపి, బిజెపి, జనసేన, పార్టీకి సంబంధించిన దళిత నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

థామస్‌ను గెలిపించండి: టీడీపీ

ప్రజాశక్తి-కార్వేటినగరం: డాక్టర్ థామస్‌ను ఎమ్మెల్యేగా సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్ ఆధ్వర్యంలో ఓటర్లను కోరారు. మంగళవారం మండలంలోని ఎల్ఆర్ పేట పంచాయతీ పరిధిలో ఇంటింటా ప్రచారం నిర్వహించి, సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందన్నారు. ఓటర్లంత సైకిల్ గుర్తుపై ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు జనార్ధన్‌రాజు, నాగేశ్వరరాజు, రాజేంద్రరెడ్డి, రవియాదవ్, కుమారస్వామి రాజు, సందని, రాజా పాల్గొన్నారు.

ప్రజాగళానికి విశేష స్పందన: మురళీమోహన్

ప్రజాశక్తి-ఐరాల: పూతలపట్టు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ ప్రజాగళానికి అపూర్వ స్పందన లభించిందని ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్ అన్నారు. మంగళవారం ఐరాల మండలం, కాణిపాకం పంచాయతీలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఎన్నికల ప్రజాగళాని నిర్వహించారు. ముందుగా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం అందరితో మమేకమవుతూ ఆప్యాయంగా పలకరిస్తూ గడప గడపకు వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించి కరపత్రాలను పంచారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి పూతలపట్టులో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మండుటెండను సైతం లెక్క చేయక ఫుల్ జోష్‌తో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు సందీప్, గిరిధర్ బాబు, జగదీశ్వర్ నాయుడు, కుమార్, పురుషోత్తం, కోదండ యాదవ్, మురళి, మణి నాయుడు, మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

'మునికృష్ణమ నాయుడు సేవలు ఎనలేనివి'

ప్రజాశక్తి-కార్వేటినగరం: మునికృష్ణమ నాయుడు" సేవలు ఎనలేనివని కోఆప్ట్ బ్యాంకు మేనేజర్ వహిద అన్నారు. మంగళవారం డీసీసీ బ్యాంకులో సూపర్వైజరుగా విధులు నిర్వహిస్తూ పదవీవిరమణ పొందిన మునికృష్ణమనాయుడు దంపతులను బ్యాంకు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ విధినిర్వాహణలో మునికృషష్ణమ నాయుడు ఆదర్శమన్నారు. ఖాతాదారులకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందించిన మునికృష్ణమనాయుడు త్వరగా పదవీవిరమణ పొందడం బాధాకరం అన్నారు. అనంతరం పలువురు బ్యాంకు సిబ్బంది మాట్లాడుతూ మునికృష్ణమ నాయుడు సేవలను కొనియాడారు. ఈ క్రమంలో భాగంగా వారి దంపతులను శాలువలు కప్పి గజమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ డిల్లీబాబు, సిబ్బంది యమున, దేవేంద్ర, వెంకటరమణ, సాయిప్రతాప్ పలువురు పాల్గొన్నారు.

లక్ష్మప్పకు నివాళి

నివాళులర్పిస్తున్న ఎంపీపీ రెడ్డెప్ప

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి పంచాయతీ పరిధి లోని నాగిరెడ్డిపల్లికి చెందిన వేమన్న గారి లక్ష్మప్ప మంగళ వారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప ఆ గ్రామానికి చేరుకొని లక్ష్మప్ప మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అదేవిధంగా నెల్లిపట్ల పంచాయతీకి చెందిన వైసీపీ కన్వీనర్ సుబ్రమణ్యం తల్లి మునిసుందరమ్మ మరణించిన విషయం తెలుసుకున్న ఎంపీపీ నెల్లిపాట గ్రామానికి చేరుకొని ఆమె మృతదేహానికి నివాళులర్పించి సుబ్రమణ్యం కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వైస్ ఎంపీపీ రూపా జయకుమార్ పంచాయతీ పరిధిలోని వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల ప్రచారం

ఇంటింటి ప్రచారంలో వైసీపీ నాయకులు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలో మారేపల్లి, గొడుగు చింత పంచాయతీలలో వైసీపీ నాయకులు మంగళవారం జోరుగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుకుమార్, ఎంపీటీసీలు పురంధర్ రెడ్డి, తోకల మురళి, సర్పంచ్ శశి ఆనంద రెడ్డి, నాయకులు ధనంజయ రెడ్డి, సుబ్రహ్మణ్యం, రోసిరెడ్డి, చంగల్ రాయులు, రామయ్య, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రచారం

ఇంటింటి ప్రచారంలో నిధి

ప్రజాశక్తి - వెదురుకుప్పం: మండలం లోని యనమలమందలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ తమ్ముడు నిధి స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నిధి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు ప్రభజనం మెదలైందన్నారు. కార్యక్రమంలో నాయకులు లోకనాథరెడ్డి, మోహన్‌మురళి, చెంగల్‌రాయల్‌రెడ్డి, సుధకర్, కృష్ణారెడ్డి, విజయ వేలురేడ్డి, ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని సంక్షేమ ఫలాలు అందిస్తాం: సునీల్ కుమార్



ఎన్నికల ప్రచారంలో వైసీపీ అభ్యర్థి సునీల్‌కుమార్

ప్రజాశక్తి-పూతలపట్టు: పేదలు మరింత అభివృద్ధి చెందాలంటే సంక్షేమానికి ఓటు వేసి గెలిపించాలని పూతలపట్టు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ కోరారు. మంగళవారం మండలంలోని పోలవరం, వేణుతనపల్లి, కొత్తూరు కొత్త వేణుతనపల్లి గ్రామాల్లో ఆయన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లోని ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గత ప్రభుత్వంలో జరిగిన సంక్షేమంతో రాష్ట్రంలో పేదరికం తగ్గుముఖం పట్టిందని.. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా.. సీఎం జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం మేనిఫెస్టోలో పొందుపరిచిన పథకాల వివరాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహన

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని జైన్ ఫ్యాక్టరీలో పనిచేసే సిబ్బంది, అధికారులకు ఎండతీవ్రత వడదెబ్బపై వైద్య సిబ్బంది అవగాహన నిర్వహించారు. మంగళవారం ఈ సందర్భంగా ఫ్యాక్టరీ సిబ్బంది, అధికారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లును పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్వో శ్రీనివాసులు, ఆశావర్కర్లు జ్యోతి, శోభ పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమమే పరమావధిగా.... సంక్షేమశాఖ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

జిల్లా వ్యాప్తంగా పని చేస్తున్న వివిధ రకాల కార్మికుల సంక్షేమం కోసం అసిస్టెంట్ లేబర్ కార్యాలయం పనిచేస్తున్నట్లు జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఓంకార్ రావు తెలిపారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను పురస్కరించుకొని కార్మిక సంక్షేమశాఖ చేపడుతున్న కార్యక్రమాలపై తెలియజేస్తూ.....

గతేడాది సహాయ అసిస్టెంట్ లేబర్ కార్యాలయం నుంచి కార్మిక సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ముఖ్యంగా అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికుల భద్రత కోసం ఈసరం కార్టులపై అవగాహన కల్పించి అర్హత ఉన్న ప్రతి కార్మికుడు ఈ సరం కార్డులు పొందేలా కృషి చేశారు. ప్రస్తుతం 4,51,342 ఈసరం కార్డులున్నాయి. అలాగే బాల కార్మిక చట్టం కింద చిన్న, చిన్న దుకాణాలు, ఇటుక బట్టిలో పని చేస్తున్న 59,504 సమస్యలు పరిష్కరించడం జరిగింది. 24 మంది బాల కార్మికులను విముక్తి చేయడం జరిగింది. ఈసరం కార్డులు కలిగి ప్రమాదవశాత్తు చనిపోయిన ఏడు మంది కార్మికులను రూ.12లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిచడం జరిగింది.

ఓంకార్‌రావు
అసిస్టెంట్ లేబర్ అఫీసర్

అసంఘటిత రంగంలో పెద్దసంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పని చేస్తున్నారు. ప్రభుత్వ వీరి సంక్షేమం కోసం భవన నిర్మాణ కార్మికుల చట్టం తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం భవన నిర్మాణ రంగంలో పనిచేస్తుండాలి. 18 నుంచి 59 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలి. ఐదు సంవత్సరాల కోసారి రూ.110లు చెల్లించి కార్మికశాఖ ద్వారా పొందిన కార్డులను రెన్యూవల్ చేసుకోవాలి. ఇలా కార్డులు పొందిన భవన నిర్మాణ కార్మికులకు వైఎస్ఆర్ భీమా క్రింద పని ప్రదేశాల్లో చనిపోయినా పూర్తి అంగవైఖ్యలం కలిగితే 5 లక్షల రూపాయలు భీమా వర్తిస్తుంది. 50 శాతం వైఖల్యం కలిగితే లక్ష రూపాయలు, 26 శాతం నుండీ 49 శాతం వైఖల్యం కలిగితే రూ.50 వేలు, 25 శాతం ఉంటే రూ.25 వేలు అందించడం జరగుతుంది. ఇలా అనేక సంక్షేమ కార్యాక్రమాలున్నట్లు అసిస్టెంట్ లేబర్ అధికారి ఓంకార్ రావు తెలిపారు.